http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 14 మే 2026

ఎడిటర్: చేగొంద రవి కుమార్ యాదవ్

పేజీలు : 5  వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### విచారణకు హాజరయ్యేందుకు

## మరో తేదీ ఇవ్వండి

- పోలీసులకు బండి భగీరథ్ మెయిల్
- పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్
- పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో ఇవాళ 2 గంటలకు విచారణకు రావాలని మంగళవారం నోటీసులిచ్చిన పోలీసులు
- భగీరథ్‌ను అరెస్టు చేయాలని రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలు




హైదరాబాద్

పోక్సో కేసులో పోలీసుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ గైర్హాజరయ్యారు. కేసు విచారణ కోసం ఇవాళ (బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని ఆయనకు పోలీసులు మంగళవారం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. బండి భగీరథ్ హాజరు కాకుండా ఎల్లుండి విచారణకు హాజరవుతానని పేట్‌బషీరాబాద్ పోలీసులకు - మిగతా3లో




## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

- దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- పేపర్ లీక్ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన సీబీఐ
- ఏబీవీపీ, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

# తెలంగాణలో ఎన్డీయే కూటమి

- ఒక ప్రధాన పార్టీగా అధికారంలో కాంగ్రెస్ ఉంది, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఉంది
- మూడో పక్షంగా వెనకన బీజేపీ కనిపిస్తోంది
- బీజేపీకి పశ్చిమబెంగాల్ తర్వాత తెలంగాణ మీద ఒక్కసారిగా ఆశలు అధికమవుతున్నాయి.
- వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కూడా ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలన్నదే బీజేపీ పెద్దల లక్ష్యం
- కొద్ది నెలల్లో జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పోటీ పడాలని చూస్తోంది



హైదరాబాద్

తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పాటు కానుందా అంటే అవును అని జవాబు వస్తోంది. ఇప్పటివరకు చూస్తే అక్కడ మూడు ప్రధాన పార్టీలు రాజకీయం చేస్తూ వస్తున్నాయి. ఒక ప్రధాన పార్టీగా అధికారంలో కాంగ్రెస్ ఉంది, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఉంది. అయితే మూడో పక్షంగా వెనకన బీజేపీ కనిపిస్తోంది. బీజేపీకి పశ్చిమబెంగాల్ తర్వాత తెలంగాణ మీద ఒక్కసారిగా ఆశలు అధికమవుతున్నాయి. దాంతో 2028 లో జరిగే ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండాను ఎగరవేయాలని బిజెపి కృత నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలోనే పశ్చిమబెంగాల్ లో కొత్త ప్రభుత్వాన్ని బీజేపీ స్థాపించిన తర్వాత నేరుగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో ల్యాండ్ అయ్యారు. ఆయన తెలంగాణాకు వస్తూనే తన వ్యూహాలను అమలులో తెచ్చినట్లుగా చెబుతున్నారు. బీజేపీకి ఆంధ్రాలో ఎన్డీఏ మిత్రులుగా ఉన్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లని వారి ఇళ్లలోనే మోడీ వచ్చి కలిశారు. వాళ్లతో చాలా సేపు చర్చలు జరిపారు. అయితే ఈ చర్చలలో - మిగతా3లో

## రైతులకు గుడ్ న్యూస్

- వరి కనీస మద్దతు ధర పెంపు
- క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.72 పెంచి రూ.2,441కి పెంపు
- క్వింటా జొన్న మద్దతు ధర రూ.4,023కు పెంచిన కేంద్రం





## హిందూయిజం ఒక జీవన విధానం

- విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం తప్పనిసరేం కాదు
- సుప్రీంకోర్టు
- హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని వ్యాఖ్య



## పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం

- ఐదోసారి సీఎంగా బాధ్యతలు
- పుదుచ్చేరి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రంగసామి
- రంగసామి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

### మధ్యవర్తినంటే

# కుదరదు

- సేవాలోపం జరిగినందుకు రీఫండ్ చెల్లించండి
- ఎయిర్ ట్రావెల్ సంస్థపై వినియోగదారుల కమిషన్‌లో కేసు
- వినియోగదారునికి రీఫండ్ చెల్లించడంలో నిర్లక్ష్యం
- బాధితురాలికి రూ. రూ.1,02,616 రీఫండ్, రూ.25 వేల పరిహారం చెల్లించాలని కమిషన్ ఆదేశం



హైదరాబాద్

ట్రావెల్ సంస్థలు మధ్యవర్తులమని చెప్పి తప్పించుకోవడం కుదరదని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో పూర్తి బాధ్యత వారిపై ఉంటుందని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్–3 స్పష్టం చేసింది. రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్రయాణికుల హక్కులకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో తెలియజేయాల్సినటువంటి బాధ్యత వారిపైనా ఉంటుందని పేర్కొంటూ బేగంపేటలోని ఎయిర్ ట్రావెల్ ఎంటర్ ప్రైజెస్ ఇండియా లిమిటెడ్‌కు జరిమానా విధించింది. సదరు వినియోగదారుడికి రూ.1,02,616 రీఫండ్ చేయడంతో పాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. హైదరాబాద్ నగరంలోని దోమలగూడకు చెందిన సీహెచ్ అంబికాదేవి 2020 మార్చి 19వ తేదీన హైదరాబాద్ - మిగతా3లో




## రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

- నీట్ రద్దు వేళ కేజ్రీవాల్ పిలుపు
- మన జెన్-జీ మంత్రులను జైలుకు పంపలేరా
- నీట్-యూజీ పేపర్ లీకేజీపై నిరసనలు తెలపడానికి జెన్-జీ రోడ్లపైకి రావాలి
- కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు

### వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే

## నో గ్యాస్ సబ్సిడీ!



- ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ నుంచి వినియోగదారులకు మెసేజ్
- మే 1 నుంచి కమర్షియల్ గ్యాస్ ధర రూ.993
- గతంలో 'గివ్ ఇట్ అప్' పేరుతో స్వచ్ఛందంగా గ్యాస్ సబ్సిడీని వదులుకున్న పలువురు

హైదరాబాద్

వార్షికాదాయం రూ.10 లక్షలు కన్న ఎక్కువ ఉన్నవారు గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదు. గ్యాస్ సబ్సిడీ పొందుతున్న గృహ వినియోగదారులకు ఆయిల్ మార్కెటింగ్ - మిగతా3లో

### బినామీలపై

# ఐటీ నజర్

- ఐటీ కట్టకున్నా మద్యం దుకాణాలు ఎలా నిర్వహిస్తున్నారు?
- మద్యం దుకాణాల లైసెన్సుదారుల ఆర్థిక స్థితిగతులపై ఐటీశాఖ నజర్
- పన్ను చెల్లించని వారు మద్యం దుకాణాల లైసెన్సులు పొందడంపై ఆరా
- మద్యం దుకాణాల పేరుతో ఇటీవల బినామీల బాగోతం బట్టబయలు



హైదరాబాద్

రాష్ట్రంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న లైసెన్సుదారుల ఆర్థిక స్థితిగతులపై ఆదాయపు పన్నుశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పన్ను చెల్లింపునకు నోచుకోని వారు కోట్లు వెచ్చించి మద్యం దుకాణాల లైసెన్సులు పొందడంపై ఆరా తీస్తోంది. ఐటీ అధికారుల పరిశీలనలో మద్యం వ్యాపారం పేరుతో బినామీల బాగోతం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీంతో రాష్ట్రంలోని 2,620 మంది లైసెన్స్ దారుల ఆర్థిక పరిస్థితిపై నజర్‌పెట్టింది. రాష్ట్రంలో 2025-2027కి సంబంధించి 2వేల 620 మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఇందులో గౌడ సామాజిక వర్గానికి 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు - మిగతా3లో

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

- టీవీకే సర్కార్‌కు అనుకూలంగా 144 ఓట్లు- డీఎంకే వాకౌట్
- విజయ్ ప్రభుత్వానికి 144 మంది శాసనసభ్యుల మద్దతు
- విజయ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసిన 22 మంది సభ్యులు
- బలపరీక్ష సమయంలో వాకౌట్ చేసిన డీఎంకే
- మద్దతు ఇచ్చిన కాంగ్రెస్, వీసీకే, సీపీఐ



# రైతులకు గుడ్ న్యూస్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంపునకు ఆమోదం తెలిపింది. ఖరీఫ్ పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు రూ.2.6 లక్షల కోట్లు వెచ్చించాలని నిర్ణయించింది. అగ్రికల్చర్ కాస్ట్ ప్రైసెస్ కమిషన్ సిఫార్సుల మేరకు వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. క్వింటా వరికి కనీస మద్దతు ధరను రూ.72 పెంచి రూ.2,441 చెల్లించాలని నిశ్చయించింది. క్వింటా జొన్న కనీస మద్దతు ధరను రూ.4,023కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

"ఏడాదికి 824.41 లక్షల మిలిటన్ టన్నుల పంట సేకరణ చేస్తున్నాం. పంట ఖర్చుకు అదనంగా 50 శాతం కనీస మద్దతు ధరగా నిర్ణయం చేశాం. 2014–26 మధ్య ఖరీఫ్ పంటలకు రూ.19 లక్షల కోట్ల కనీస మద్దతు ధర చెల్లించాం. 2014–26 మధ్య 8,746 లక్షల మిలిటన్ టన్నుల ఖరీఫ్ పంట సేకరించాం. యూపీఏ హయాం కంటే నాలుగు రెట్లు అధికంగా రైతులకు ఖరీఫ్ చెల్లింపులు చేస్తున్నాం" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.



**పంటల వారీగా కనీస మద్దతు ధర**

మోదీ సర్కార్ రైతులకు మేలు చూకూరేలా ఈసారి ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను ప్రకటించింది. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.2,441
క్వింటా వరి(ఏ–గ్రేడ్)కి కనీస మద్దతు ధర రూ.2,461
క్వింటా జొన్నలు (హైబ్రిడ్) కనీస మద్దతు ధర రూ.4,023
క్వింటా జొన్నలు (మల్దండి) కనీస మద్దతు ధర రూ.4,073
క్వింటా సజ్జల కనీస మద్దతు ధర రూ.2900
క్వింటా రాగుల కనీస మద్దతు ధర రూ.5,205
క్వింటా మొక్కజొన్నల కనీస మద్దతు ధర రూ.2,401
క్వింటా కందుల కనీస మద్దతు ధర రూ.8,415
క్వింటా పెసల కనీస మద్దతు ధర రూ.8,780
క్వింటా మినుముల కనీస మద్దతు ధర రూ.8,200
క్వింటా పత్తి (మధ్యశ్రేణి) కనీస మద్దతు ధర రూ.8,267
క్వింటా పత్తి (దీర్ఘ శ్రేణి) కనీస మద్దతు ధర రూ.8,667
క్వింటా పల్లి కనీస మద్దతు ధర రూ.7,517
క్వింటా ప్రొద్దుతిరుగుడు విత్తనాల కనీస మద్దతు ధర రూ.8,343
క్వింటా సోయాబీన్ (ఎల్లో) కనీస మద్దతు ధర రూ.5,708

**కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి కేటాయింపులు**

స్వచ్ఛమైన ఇంధన (క్లీన్ ఎనర్జీ) ఉత్పత్తిని పెంపొందించడం, విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా హరించే దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం లక్ష్యంగా బొగ్గు గ్యాసిఫికేషన్? ప్రాజెక్టులను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం రూ.37,500 కోట్ల మేర ప్రోత్సాహకానికి మంత్రిమండలి బుధవారం ఆమోదం తెలిపింది.

"ఈ కోల్ గ్యాసిఫికేషన్ కోసం రూ.37,500 కోట్లను కేటాయించాం. దీని ద్వారా దాదాపు రూ.3000 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాం. అలాగే 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడానికి ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరుగుతుంది" అని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. మన దేశంలో ప్రస్తుతం 401 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఇవి రానున్న 200 ఏళ్లకు సరిపోతాయని వైష్ణవ్ పేర్కొన్నారు. "ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల గురించి మనందరికీ తెలుసు. కాబట్టి మనం ఆత్మనిర్భర్ (స్వయం సమృద్ధి)గా మారడానికి అన్ని రకాల నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే బొగ్గు గ్యాసిఫికేషన్?పై ఈ రోజు ఒక పెద్ద నిర్ణయం తీసుకోవడం జరిగింది" అని వైష్ణవ్? చెప్పారు.

కోల్ గ్యాసిఫికేషన్ అంటే పొడి బొగ్గును సింథటిక్ గ్యాస్? (సింగ్యాస్?)గా మార్చే ప్రక్రియ. దీనిని ప్రత్యామ్నాయ ఇంధనంగా ఉపయోగిస్తారు. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ ప్రక్రియ ద్వారా మిథనాల్, ఎరువులు, హైడ్రోజన్?, రసాయనాల ఉత్పత్తి చేయడానికి వీలవుతుంది. దీని వల్ల మనం దిగుమతి చేసుకునే చమురు (83 శాతం), మిథనాల్? (90 శాతానికి పైగా), అమ్మోనియా (13–15 శాతం)పై ఆధారపడడం తగ్గుతుంది. అంతేకాదు ఇది ఎల్?ఎన్?జీ, యూరియా, అమ్మోనియం నైట్రేట్?, అమ్మోనియా, కోకింగ్ కోల్ లాంటి వాటి దిగుమతులపై ఆధారపడడం తగ్గిస్తుంది. అదే సమయంలో దేశీయ వనరుల వినియోగాన్ని పెంచి స్వయంసమృద్ధిని ప్రోత్సహిస్తుంది. అందుకే 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యాన్ని సాధించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది.

# హిందూయిజం ఒక జీవన విధానం

హిందూయిజం అనేది జీవన విధానమని, ఈ విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం లేదా పూజలు చేయడం తప్పనిసరేం కాదని తొమ్మిది మంది న్యాయమూర్తుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని తేల్చి చెప్పింది. కేరళలోని శబరిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లతో పాటు దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరిపే క్రమంలో బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి కూడా ఉన్నారు. శబరిమల ఆలయ ప్రవేశ తీర్పును 2018 సెప్టెంబర్ 28న సుప్రీంకోర్టు ఇచ్చింది. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని



4:1 మెజారిటీతో ఆనాడు సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ఇచ్చింది. 2018 నాటి ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పునస్సమీక్ష పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. దీనిపై తమ వాదనలను కూడా వినాలంటూ పలువురు మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విచారణలో భాగంగా 15వ రోజున (బుధవారం) మధ్యంతర పిటిషన్ దాఖలు చేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ వాదనలు వినిపించారు.

**ఇప్పుడందరూ వేదాలను అంగీకరిస్తున్నారా?**

"హిందూ మతంలోని పలు వర్గాల నుంచే సామాజిక న్యాయం కోసం డిమాండ్ వస్తోంది. హిందూయిజాన్ని ఒక మత వర్గంగా నిర్వచించారు. మతం, తత్వశాస్త్రానికి సంబంధించిన అన్ని విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరించేవాడే హిందువు అని 1966లో తీర్పు ఇచ్చారు. హిందువులందరి అభిప్రాయాలను తీసుకోకుండానే గతంలో కోర్టులు ఈవిధంగా ఒక నిర్ణయానికి వచ్చాయి. హిందువుల్లో ఎవ్వరూ ఎప్పుడూ అలా చెప్పలేదు. నాకు వేదాల పట్ల అత్యంత గౌరవం, గొప్ప ఆరాధనా భావం ఉన్నాయి. కానీ, నేడు హిందువులుగా వర్గీకరించిన ప్రతి ఒక్కరూ అన్ని ఆధ్యాత్మిక, తాత్విక విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరిస్తున్నారు అన్నది వాస్తవమేనా?" అని మధ్యంతర పిటిషన్ దాఖలుచేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.

**అందుకే హిందూ మతాన్ని జీవన విధానం అంటారు**

ఈ వాదనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ, "అందుకే హిందూ మతాన్ని ఒక జీవన విధానం అంటారు. ఒక హిందువు హిందువుగా ఉండటానికి తప్పనిసరిగా గుడికి వెళ్లడం గానీ, ఏదైనా ఆచారం పాటించడం గానీ అవసరం లేదు" అని ఆమె పేర్కొన్నారు. "ఆచారబద్ధంగా ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు తమ విశ్వాసాన్ని కలిగి ఉండటానికి ఎవరూ అడ్డు రాలేరు" అని జస్టిస్ నాగరత్న తెలిపారు. "ఒక వ్యక్తి హిందూ మత విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి, గుడిసెలో దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా కీలక వ్యాఖ్య చేశారు.

# రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

నీట్–యూజీ 2026 పరీక్షల్లో పేపర్ లీకేజీలు, అక్రమాల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పరీక్ష రద్దు అయిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్–జీ (యువత) రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్? అరవింద్ కేజ్రీవాల్ బుధవారం పిలుపునిచ్చారు. 2014 నుంచి ఇప్పటి వరకు దేశంలో 93 కంటే ఎక్కువ పరీక్ష పేపర్ లీజేకీ ఘటనలు జరిగాయన్నారు. దీని వల్ల 6కోట్లకు పైగా యువత ప్రభావితమయ్యారని ఆరోపించారు. తాజా నీట్?–యూజీ పేపర్ లీకేజీల్లో సీనియర్ నాయకుల ప్రమేయం ఉందనే అర్థం వచ్చేలా కేజ్రీవాల్ మాట్లాడారు. కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఏవైనా దిద్దుబాటు చర్యలు తీసుకోగలదా? అని జెన్?–జీని ప్రశ్నించారు.

"2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 93 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. వాటిలో మెజారిటీ పేపర్ లీకేజీలు రాజస్థాన్, యూపీ, ఉత్తరాఖండ్?, గుజరాత్? లాంటి బీజేపీ ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లోనే జరిగాయి. దీనివల్ల 6 కోట్ల మంది యువత నష్టపోయారు. అయితే ఈ రాష్ట్రాల్లో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ఉండడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఇటీవలి నీట్ పేపర్ లీకేజీకి రాజస్థాన్ కేంద్ర బిందువుగా మారిందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఇది ఒక అనుమానాన్ని కలిగిస్తోంది. ఈ కేసులో వారి నాయకుల ప్రమేయం ఉందా? అదే నిజమైతే, సీబీఐ మాత్రం ఏం చేయగలదు? నేను జెన్?–జీని ఓ విషయం అడగాలని అనుకుంటున్నాను. ఇది ఇలాగే కొనసాగాలా? నేపాల్?, బంగ్లాదేశ్?లో జెన్?–జీ యువత రోడ్లపైకి వచ్చి వారి ప్రభుత్వాలనే మార్చగలిగినప్పుడు, మన యువత ఈ పేపర్ లీకేజీ ఘటనలో ప్రమేయం ఉన్న మంత్రులను జైలుకు పంపలేరా? మీపై నాకు పూర్తి నమ్మకం ఉంది. పేపర్ లీకేజీ విషయంలో ప్రమేయం ఉన్నవారిని నిలదీయండి. వారిని జైలుకు పంపండి. రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపండి. ఈ నీచమైన ఆటను ముగించండి."




**నీట్–యూజీ పరీక్షా విధానంలో సంస్కరణలు!**

నీట్–యూజీ నిర్వహణలో గల వ్యవస్థాగత వైఫల్యాలను చూపుతూ, పరీక్షా విధానంలో సంస్కరణలు కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతేకాదు, ఎన్?టీఏ స్థానంలో మరింత పటిష్టమైన, స్వయంప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేయాలని కోరింది. నీట్–యూజీ రీటెస్ట్‌ను పర్యవేక్షించడానికి రిటైర్డ్? సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్? నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని ఫైమా విజ్ఞప్తి చేసింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

మే 3న జరిగిన నీట్?–యూజీ పరీక్షను ఎన్?టీఏ రద్దు చేసింది. ఎందుకంటే అంతకు ముందే ఆ పేపర్ వాట్సాప్? ద్వారా లీక్ అయినట్లు వార్తలు వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో అది వాస్తవమేనని తెలిసిందని, అందుకే పరీక్షను రద్దు చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు ఈ కేసు దర్యాప్తును కేంద్రం సీబీఐకు అప్పగించింది. మరోవైపు మే 2026 పరీక్ష కోసం అభ్యర్థులు నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ డేటా, వివరాలు, ఎంచుకున్న పరీక్ష కేంద్రాలు మార్చుకోవాల్సిన అవసరం లేదని, రీటెస్ట్?కు అవి సరిపోతాయని ఎన్?టీఏ స్పష్టం చేసింది. అంతేకాదు పరీక్ష ఫీజు రీఫండ్ చేస్తామని, త్వరలో నిర్వహించనున్న నీట్?–యూజీ పరీక్షను పూర్తి ఉచితంగా నిర్వహిస్తామని, అదనపు రుసుములు వసూలు చేయమని పేర్కొంది. అయితే ఈ పరీక్ష తేదీల వివరాలు విడిగా మరోసారి చెబుతామని వెల్లడించింది. రీక్ష రద్దు వల్ల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు కలిగే ఇబ్బందిని గుర్తించామన్న ఎన్‌టీఏ, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించింది. మన దేశం వైద్యవిద్య కోసం అంటే, ఎంబీబీఎస్, బీడీఎస్ సహా ఇతర అండర్? గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నీట్–యూజీ పరీక్ష నిర్వహిస్తారు. కాగా ఈ పరీక్షను మే 3న పెన్ అండ్ పేపర్ మోడ్‌లో నిర్వహించారు. భారతదేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5400 కంటే ఎక్కువ కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ అయిన నేపథ్యంలో వీరు మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సీబీఐ, ఐదుగురు నిందితులను అరెస్టు చేసింది. అంతకుముందు, మహారాష్ట్రలో ఓ మహిళను అరెస్ట్ చేసిన పోలీసులు ఆమెను సీబీఐకి అప్పగించారు. మరోవైపు చీూ తీరును నిరసిస్తూ దిల్లీలో ఏబీవీపీ కార్యకర్తలు భారీ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. నాశిక్‌కు చెందిన శుభం ప్రశ్నాపత్రం కోసం 10 లక్షలు వెచ్చించాడని, దాన్ని 15 లక్షలకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది.

**మహిళ అరెస్ట్– సీబీఐ అధికారులకు అప్పగింత**

నీట్ ప్రశ్నాపత్రం లీక్ కేసులో మహారాష్ట్రలోని బిబ్వేవాడి ప్రాంతానికి చెందిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను చాలాసేపు ప్రశ్నించిన తర్వాత సీబీఐ అధికారులకు అప్పగించారు. అయితే పేపర్ లీక్ వ్యవహారంలో ఆమె పాత్ర ఏంటన్న వివరాలను పోలీసులు వెల్లడించలేదు. తమకు వచ్చిన సమాచారం మేరకు ఆ మహిళను అరెస్టు చేశామన్న పోలీసులు, ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తున్నందున వారికే అప్పగించినట్లు తెలిపారు.

**ఏబీవీపీ, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన**

మరోవైపు పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. దిల్లీలోని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కార్యాలయం వెలుపల ఏబీవీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. చీూకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకతన ఉండేలా చర్యలు తీసుకోవాలని నినదించారు. ఈ క్రమంలో ూదీవూ సభ్యులు ఎన్టీయే కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించడం ఉద్రిక్తతలకు తావిచ్చింది. బారికేడ్ల పైకి ఎక్కినవారిని పోలీసులు వెనక్కి లాగి పడేశారు. శాస్త్రి భవన్ వెలుపల కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించారు. 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని చీూఖ× కార్యకర్తలు మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, చీూను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**రూ. 10 లక్షలు పెట్టి ప్రశ్నాపత్రం కాపీని కొనుగోలు**

నీట్ పేపర్ లీక్ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. పుణెకు చెందిన ఓ వ్యక్తి నుంచి నాశిక్‌కు చెందిన శుభం ఖైర్నార్ 10 లక్షలు పెట్టి ప్రశ్నాపత్రం కాపీని కొన్నట్లు తెలిపారు. ఆ కాపీని 15 లక్షలకు హరియాణా వాసికి శుభం అమ్ముకున్నాడు. అనంతరం పేపర్ సెట్‌లు హరియాణా, రాజస్థాన్‌లోని పెద్ద కోచింగ్ సెంటర్లతో పాటు జమ్మూకశ్మీర్, బిహార్, కేరళకు కూడా వెళ్లినట్లు తెలుసుకున్నారు. వీటిని ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా అమ్మినట్లు గుర్తించారు.

**పరీక్షకు 45 గంటల ముందే పేపర్ లీక్**

కాగా పరీక్షకు 45 గంటల ముందే పేపర్ లీక్ అయింది. ఈ లీక్ అయిన పేపర్‌లోని 108 కెమిస్ట్రీ ప్రశ్నలలో 45, 204 బయాలజీ ప్రశ్నలలో 90 అసలైన పరీక్షా పత్రంతో సరిపోలాయి. సికార్‌లోని కొందరు ఉపాధ్యాయుల చొరవతో వ్యవహారం బయటపడింది. సికార్ పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో వారు చీూకు మెయిల్ పంపారు. ఎన్టీయే ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ బ్యూరో రంగంలోకి దిగింది. ఈ విషయంపై దర్యాప్తు చేయాలని రాజస్థాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్– ూా+ను ఐబీ ఆదేశించింది. పేపర్ లీక్ నిజమే అని ఎస్‌వోజీ తెలపడంతో ఎన్టీయే పరీక్ష రద్దు నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఇప్పటివరకు ప్రధాన నిందితులు మనీష్, రాకేష్ మంద్వారియాతో సహా రాజస్థాన్‌లో 15 మంది అరెస్టు ూా+ అరెస్టు చేసింది.

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

తమిళనాడులో నూతనంగా కొలువుదీరిన విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం విశ్వాస పరీక్షలో గట్టెక్కింది. విజయ్‌కు అనుకూలంగా 144 ఓట్లు, వ్యతిరేకంగా 22 ఓట్లు వచ్చాయి. పీఎంకే, బీజేపీకి చెందిన మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా నిలిచారు. విజయ్ ప్రభుత్వం బల పరీక్షలో నెగ్గినట్టు స్పీకర్ జీజణ ప్రభాకర్ ప్రకటించారు. మే 13వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆదేశించిన నేపథ్యంలో బుధవారం 'ఫ్లోర్ టెస్ట్' నిర్వహించారు. విశ్వాస పరీక్షపై తీర్మానాన్ని సీఎం విజయ్ ప్రవేశపెట్టారు. తమిళనాడు అసెంబ్లీ చర్చ సందర్భంగా తొలుత మాట్లాడిన కాంగ్రెస్ సభ్యులు తాము విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న తొలి మూడు నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వాపక్షాలు విజయ్‌కు మద్దతు ప్రకటించాయి. సీఎం విజయ్ ప్రమాణస్వీకారానికి ముందు గవర్నర్ ఆర్లేకర్ పలుమార్లు తిరస్కరించిన తీరుపై సీపీఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. తమిళనాడులో గవర్నర్ రూల్‌ను అడ్డుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తమిళనాడు హక్కులను కాలరాస్తోందని సీపీఐ ఆరోపించింది. విజయ్ ఐదేళ్లపాటు కొనసాగాలని వీసీకే అశాభావం వ్యక్తం చేసింది. అయితే ఓఎస్?డీగా వ్యక్తిగత జ్యోతిష్యుడిని విజయ్ నియమించడంపై అభ్యతరం వ్యక్తం చేసింది. విజ్ఞానశాస్త్రానికి సీఎం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఏఎంఎంకే బహిష్కృత ఎమ్మెల్యే కామరాజు సైతం విజయ్‌కు మద్దతు ఇచ్చారు. ఒక్క ఎమ్మెల్యే ఉన్న డీఎండీకే సైతం విజయ్‌కు మద్దతు తెలిపింది.

**డీఎంకే వాకౌట్**

డీఎంకేతో పాటు అన్నాడీఎంకే పళనిస్వామి వర్గం వ్యతిరేకించాయి. బలపరీక్షకు ముందుగానే విజయ్, తమిళనాడు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని డీఎంకే నేత ఉధయనిధి స్టాలిన్ ఆరోపించారు. 65 శాతం తమిళనాడు ఓటర్లు విజయ్‌కి వ్యతిరేకంగా ఓటు వేశారని పేర్కొన్నారు. తమ కూటమి పక్షాలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని విజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడులో రీల్ ప్రభుత్వం కాకుండా రియల్ ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఓటింగ్‌కు దూరంగా ఉంటామని చెబుతూ 59 ఎమ్మెల్యేలు ఉన్న డీఎంకే వాకౌట్ చేసింది.

## పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్‌డీఏ ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్?డీఏ కూటమిలోని ఆల్‌ఇండియా ఎన్‌ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్‌ఆర్‌సీ) అధినేత ఎన్ రంగసామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. లోక్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ కే కైలాస్‌నాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతో పాటు ఇద్దరు మంత్రులు కూడా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఎంపీ మన్సుఖ్ మాండవీయా అధిష్ఠాన ఇన్‌ఛార్జి నిర్మల్‌కుమార్ సురానా తదితరులు పాల్గొన్నారు. ఎన్నార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు, బీజేపీ ఎమ్మెల్యే నమశ్శివాయం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే యానాం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్లాడి కృష్ణారావు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 30 అసెంబ్లీ స్థానాల్లో ఏఐఎన్‌ఆర్ కాంగ్రెస్ కూటమి 18 స్థానాల్లో విజయం సాధించింది. ఏఐఎన్‌ఆర్ కాంగ్రెస్ 12, బీజేపీ 4, అన్నాడీఎంకే, ఎల్‌జేకే చెరో ఒక స్థానంలో గెలుపొందాయి. ఇక డీఎంకే, కాంగ్రెస్ కూటమి 6 సీట్లు, టీవీకే, స్వతంత్రులు చెరో మూడు స్థానాల్లో విజయం సాధించాయి.

**సింపుల్ లైఫ్‌స్టైల్‌తో రంగసామి**

పుదుచ్చేరిలోని తిలాస్‌పేట్టైలో 1950 ఆగస్టు 4న జన్మించిన రంగసామి, వాణిజ్యం, న్యాయశాస్త్రంలో డిగ్రీ చేశారు. కామరాజర్ అనుచరుడు. నటుడు శివాజీ గణేశన్‌కి వీరాభిమాని. ఇక రంగసామి హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సాధారణంగా జీవిస్తుంటారు. అవివాహితుడైన రంగసామి ఆయనది సింపుల్ లైఫ్‌స్టైల్. తురచూ బైక్?పై ప్రయణిస్తుంటారు. కాస్త ఖాళీ దొరికితే టెన్నిస్ ఆడుతూ కనిపిస్తారు. అందరి మధ్యా ఉంటూ క్రికెట్ చూడటం ఆయనకు బాగా ఇష్టం.

**1990లో రాజకీయాల్లోకి ఎంట్రీ**

పుదుచ్చేరి మాజీ మంత్రి పెట్టా పెరుమాళ్‌కు సహాయకుడిగా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. అలా 1990 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున తట్టంచావడి నంచి పోటీ చేయడంతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. కానీ ఆ ఎన్నికల్లో 989 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 1991, 1996, 2001, 2006 ఎన్నికల్లో అదే స్థానం నుంచి గెలుపొందారు. 1991లో మంత్రిగా, 2001, 2006లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్‌లో అంతర్గత సమస్యల కారణంగా 2008లో పదవికి రాజీనామా చేశారు. ఇక రంగసామి 2011 ఫిబ్రవరిలో ఆలిండియా ఎన్నార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి, అదే ఏడాది శాసనసభ ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. పార్టీ ప్రారంభించిన 48 రోజులకే ఆయన అధికారంలోకి వచ్చారు.

# మధ్యవర్తినంటే కుదరదు

-మొదటిపేజీ తరువాయి

నుంచి సెయింట్‌లూయిస్‌కు బ్రిటిష్ ఎయిర్‌వేస్‌లో వెళ్లేందుకు ఎయిర్ ట్రావెల్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. ఎయిర్‌పోర్టుకు సకాలంలో చేరుకున్నప్పటికీ బ్రిటిష్ ఎయిర్‌వేస్ చెక్ ఇన్ కౌంటర్ వద్ద బోర్డింగ్‌కు నిరాకరించారు. అందుకు వారు ఎలాంటి కారణాలు చెప్పలేదు. తర్వాత కరోనా కారణంగా ప్రయాణం సాధ్యపడలేదు. దీంతో మళ్లీ 2022లో కొత్తగా టిక్కెట్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది. గత టికెట్ రీఫండ్, రీవాలిడేషన్?కు సంబంధించిన వివరాలు అడిగితే సదరు ఎయిర్‌ట్రావెల్ సంస్థ నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో అంబికాదేవి 2025లో కన్స్యూమర్ కమిషన్‌ను ఆశ్రయించారు. రాతపూర్వక వివరణ అందించిన ఎయిర్‌ట్రావెల్ సంస్థ తాము కేవలం మధ్యవర్తులం మాత్రమేనని, ఎయిర్‌లైన్స్ తీసుకునే నిర్ణయాలపై తమకు నియంత్రణ లేదని వాదించింది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన వినియోగదారుల కమిషన్ ఎయిర్ ట్రావెల్ సంస్థ టికెట్ బుక్ చేయడంలో భాగస్వామి అయినందువల్ల, రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్యాసింజర్ హక్కుల గురించి సకాలంలో సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది. సమాచారం ఇవ్వకపోవడం, రీఫండ్ విషయంలో నిర్లక్ష్యం చేయడం సేవాలోపమని స్పష్టం చేస్తూ ప్రస్తుత తీర్పు వెలువరించింది. వినియోగదారుడికి రూ.రూ.1,02,616 రీఫండ్ చేయడంతోపాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులను చెల్లించాలని తీర్పు వెలువరించింది.

**గిఫ్ట్ డెలివరీలో జాప్యం - జరిమానా విధించిన కమిషన్**

మరో ఘటనలో వివాహ వార్షికోత్సవం కోసం ఆర్డర్ చేసిన



గిఫ్టును సకాలంలో డెలివరీ చేయకుండా కస్టమర్?ను ఇబ్బంది పెట్టిన కమల్ వాచ్ అండ్ గిఫ్ట్స్ దుకాణానికి హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 జరిమానా విధించింది. రూ.2 వేలు రీఫండ్ చేయడంతో పాటు మానసిక వేదన, అసౌకర్యానికి గాను రూ.5 వేల పరిహారం, రూ.2 వేల లిటిగేషన్ ఖర్చులు చెల్లించాలని గిఫ్ట్స్? దుకాణ యజమానిని ఆదేశించింది. చాంద్రాయణగుట్ట పూల్‌బాగ్‌కు చెందిన మహ్మద్ ఉస్మాన్ 2024 డిసెంబర్ 24వ తేదీన తన 10వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భార్యకు సర్‌ప్రైజ్ గిఫ్ట్? ఇద్దామని అబిడ్స్‌లోని కమల్ వాచ్ అండ్ గిఫ్ట్స్ షాప్‌నకు వెళ్లి 'బిగ్ హాఫ్ మూన్ ఫొటోఫ్రేమ్ (పర్సనలైజ్డ్ క్రిస్టల్ గిఫ్ట్)'ను కొనుగోలు చేశారు. ఈ గిఫ్టు కోసం రూ.2 వేలు చెల్లించగా మరుసటిరోజు ఉదయం డెలివరీ చేస్తామని షాపు సిబ్బంది హామీ ఇచ్చారు. 25వ తేదీన ఉదయం గిఫ్ట్ సిద్ధం కాలేదు. ఆ రోజు మూడుసార్లు దుకాణానికి వెళ్లినా ఎలాంటి లాభం లేకపోయింది. చివరికి ఖాళీ చేతులతో నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. 26న గిఫ్ట్ సిద్ధమైందని చెప్పినప్పటికీ ఫిర్యాది తిరస్కరించారు. ప్రతివాద షాపు నిర్వాకంతో వేడుక మొత్తం నీరుగారిపోయిందని పరిహారం ఇప్పించాలని కోరుతూ కమిషన్‌ను ఆశ్రయించారు. విచారించిన కమిషన్ షాపు వైపు నుంచి సేవా లోపం స్పష్టంగా ఉందని పేర్కొంటూ తీర్పు వెలువరించింది.

# బినామీలపై ఐటీ నజర్

-మొదటిపేజీ తరువాయి

95 చొప్పున రిజర్వేషన్ కింద 786 దుకాణాలు కేటాయించారు. మరో 1,834 దుకాణాలు జనరల్ కేటగిరీకి కేటాయించారు. ఈ లైసెన్సుల వెనుక వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయి. 2025-2027కి 2వేల 620 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా 95 వేల 600 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దుకాణానికి 3 లక్షల నాన్-రిఫండబుల్ రుసుము కింద ప్రభుత్వానికి ఏకంగా 2వేల 869 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా మొత్తం ఎక్సైజ్ ఆదాయం రికార్డు స్థాయిలో 40వేల209 కోట్లు వచ్చినట్లు అబ్కారీ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

**ఈ నెల 6న ఐటీశాఖ తాత్కాలికంగా జప్తు**

రాష్ట్రంలోని 2వేల 620 మద్యం దుకాణాలను జనాభా ఆధారంగా ఆరు స్లాబుల కింద కేటాయించారు. రూ.50 లక్షల నుంచి రూ.కోటి 10 లక్షల వరకు లైసెన్స్ దారులు వ్యయం చేయాల్సి ఉంటుంది. అయితే లైసెన్సు దారులకు ఆ స్థాయిలో ఆర్థిక సామర్థ్యం నిజంగా ఉందా? అనే ప్రశ్న ఆదాయపు పన్ను శాఖ అధికారుల్లో అనుమానాలకు తావిస్తోంది. హైదరాబాద్ చందానగర్ గంగారంలోని భవానీ వైన్స్ పేరిట నడుస్తున్న మద్యం దుకాణాన్ని, దానికి అనుబంధంగా ఉన్న బ్యాంకు ఖాతాను ఈ నెల 6న ఐటీశాఖ తాత్కాలికంగా జప్తు చేసింది.

ఈ దుకాణంలో నెలకు 4 కోట్ల టర్నోవర్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణ రిటైల్ మద్యం విధానం ప్రకారం షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలకు ప్రత్యేకంగా కేటాయించిన లైసెన్సు కింద చింతకింది సురేష్ అనే వ్యక్తి



దుకాణానికి లైసెన్సు పొందారు. లైసెన్సు ఆయన పేరు మీద ఉన్నప్పటికీ పెట్టుబడి వేరొకరిది. నిర్వహణ మరొకరిది. ఇది బినామీ లావాదేవీల నిషేధచట్టం కింద స్పష్టమైన నేరమని అధికారులు భావిస్తున్నారు.


**వివరాలను పరిశీలిస్తున్న అధికారులు**

హైదరాబాద్‌లో బినామీ కేసు వెలుగులోకి రావడంతో రాష్ట్రంలోని అన్ని లైసెన్సుదారులపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుతం 2,620 మంది లైసెన్సుదారుల బ్యాంకు లావాదేవీలు, ఆస్తి వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కోటా కింద లైసెన్సు పొందిన వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. లైసెన్సు పొందిన వారి ఆర్థిక వనరులు, వారి ఆదాయపు పన్ను ఫైలింగ్‌ను తనిఖీ చేస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా లైసెన్సు పొందిన వ్యక్తికి మెట్రో స్లాబ్ కింద రూ.కోటీ 10 లక్షల వార్షిక లైసెన్సు ఫీజు చెల్లించే స్థోమత ఉందా అనేది పరిశీలనలో కీలకాంశంగా మారింది.

# తెలంగాణలో ఎన్డీయే కూటమి

-మొదటిపేజీ తరువాయి

వర్తమాన రాజకీయ విషయాలు చాలానే వచ్చేయని అంతా అనుకుంటున్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కూడా ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలన్నద్దే బీజేపీ పెద్దల లక్ష్యంగా కనిపిస్తోంది ఇక దానికి ముందు అంటే కొద్ది నెలల్లో జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పోటీ పడాలని చూస్తోంది అని అంటున్నారు. అంటే ఇది లిట్మస్ టెస్ట్ లాంటిది అన్న మాట. మూడు పార్టీలకు జనాదరణ ఎలా ఉంది అన్నది ఈ ఎన్నికల్లో తెలుస్తుంది అని భావిస్తున్నారు. ఆంధ్ర పార్టీలుగా ముద్రపడ్డ జనసేన టిడిపిలను జిహెచ్ఎంసి ఎన్నికల్లో జనాలు కనుక ఆదరిస్తే ఖచ్చితంగా 2028 నాటికి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి పోటీకి తయారుగా ఉంటుంది అని అంటున్నారు. ఇక చూస్తే ఇప్పటివరకు తెలంగాణ బిజెపి నేతలకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన పార్టీ పెద్దలు ఇప్పుడు స్వయంగా తామే అన్నీ పర్యవేక్షించాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఎందుకంటే తెలంగాణ బిజెపి నేతలు పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయలేకపోతున్నారు అన్న నిర్ణయానికి కేంద్ర పెద్దలు వచ్చినట్టుగా చెబుతున్నారుతెలంగాణాలో ఎవరితోనూ పొత్తులు వద్దు తామే సొంతంగా అధికారులను బిజెపిని తెస్తామని చెప్పిన కాషాయం నేతలు తలోదిక్కుగా విడిపోయి వర్గ పోరుని పెంచి పోషిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే చర్యలకు దిగటం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నాళు గడిచిన బిజెపి ప్రతిపక్షంలోనే వెనక సీట్ లోనే ఉంటుంది అని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. దాంతో గేర్ మార్చి స్పీడ్ పెంచాలని స్వయంగా నరేంద్ర మోడీ నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీని జనసేనను



కలుపుకుంటే తెలంగాణ అంతటా క్షేత్రస్థాయిలో బిజెపికి అవసరమైన బలం సమకూరుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ని బీఆర్ఎస్ ని గట్టిగా ఢీ కొట్టి తాము అధికారంలో వచ్చేందుకు వీలు అవుతుందని బీజేపీ పెద్దలు నమ్మకంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో బీజేపీ పెద్దలు టీడీపీతో పొత్తుల విషయంలో తెలంగాణ బిజెపి నేతల సూచనలు కాని వాళ్ళ అభ్యంతరాలను కానీ పట్టించుకునే అవకాశాలు ఏమాత్రం కనిపించట్లేదు. చంద్రబాబుతో పొత్తు వద్దు అని తెలంగాణ బిజెపి నేతలు గతంలో చెప్పి ఉన్నా కానీ ఇప్పుడు ఆ పరిస్థితి అయితే లేదు. కేంద్ర బీజేపీ నేతలు చంద్రబాబుతోనూ పవన్ తోనూ పొత్తుకు కుదిరించే పనిలో ఉన్నారని అంటున్నారు. దాంతో తెలంగాణలోనూ ఎన్డీఏ కూటమి రాబోయే ఎన్నికలకు సంసిద్ధమైన సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది దీంతో తెలంగాణ రాజకీయంలో పెను మార్పులు సంభవిస్తాయని అంతా అంటున్నారు.

## విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీ ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

మెయిల్ పంపారు.

**పోలీసుల విచారణకు సహకరిస్తా**




మరోరోజు పోలీసుల ఎదుట విచారణకు హాజరవుతానని బండి భగీరథ్ పేర్కొన్నారు. పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తామని మెయిల్?లో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న అన్ని ఆధారాలను పోలీసులకు ఇస్తామని భగీరథ్ తెలిపారు. విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీ ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం వ్యక్తిగత కారణాలతో విచారణకు రాలేకపోతున్నట్లుగా మెయిల్‌లో పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాల సేకరణకు రెండు రోజులు గడువు ఇవ్వాలని కోరారు.

**బాధితురాలి వాంగ్మూలం తర్వాత సెక్షన్‌లు మార్పు**

బాధితురాలి తల్లి ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా బీఎన్ఎస్‌లోని సెక్షన్ 74, 75, పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12 కింద గత శుక్రవారం కేసు నమోదు చేశారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోక్సో చట్టంలోని కఠినమైన 5(1) రెడ్ విత్ 6 సెక్షన్‌ను కూడా చేర్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు**

ఫోక్సో కేసులో బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని మహిళ సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ కేసును నీరుగార్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేసిందని వారు ఆరోపించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఐక్య వేదిక నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మహిళా సంఘ నాయకులు మాట్లాడుతూ ఈ కేసులో పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వహిస్తుందని ఆరోపించారు. సామాన్యుల విషయంలో గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్ట్ చేస్తున్నారని, కేంద్ర మంత్రి కొడుకు కావడం వల్లే భగీరథ్?ను ఇప్పటివరకు అరెస్ట్ చేయలేదన్నారు. రాష్ట్రంలో ఆడపిల్లలకు భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే సిట్?ను రద్దు చేసి బండి భగీరథ్?ను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించాలని వారు డిమాండ్ చేశారు.

**డీజీపీని కలిసిన బీఆర్ఎస్ మహిళా నేతలు**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మహిళా నేతలు డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పోక్సో కేసు నిందితుడిని అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. భగీరథ్ కేసు విషయంలో పేట్‌బషీరాబాద్ పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. డీజీపీ సీవీ ఆనంద్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బండి సంజయ్ నైతిక బాధ్యత వహించి పదవి నుంచి తప్పుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

**వెంటనే లుక్‌అవుట్ జారీ చేయాలి**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు ఫోక్సో కేసుపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ కేసులో ఆరోపణలు ఏదుర్కొంటున్న సమయంలో బండి సంజయ్, ప్రధాని, ముఖ్యమంత్రితో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం చట్టాలను అగౌరవ పరచడమేనని కవిత అన్నారు. మహిళలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే లుక్ ఔట్ నోటీసులను విడుదల చేయాలని కోరారు. బండి సంజయ్ కుమారుడిపై పోస్టర్లు ఎవరు వేస్తున్నారో అందరికి తెలుసునని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తిని అలా పర్సనల్?గా టార్గెట్ చేయడం తనకు కరెక్ట్?గా అనిపించడం లేదన్నారు. ఈ పోరాటాలు ఏదో పాలమూరుకు ఏదైనా తీసుకొచ్చేలా ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

**బండి భగీరథ్ కేసు విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**

బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు చేశారని, కేసు దర్యాప్తునకు ప్రత్యేక మహిళా అధికారిని నియమించమని మంత్రి సీతక్క తెలిపారు. భగీరథ్ కేసు విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని అన్నారు.

## వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే నో గ్యాస్ సబ్సిడీ!

-మొదటిపేజీ తరువాయి

కంపెనీలు షాక్ ఇచ్చేలా ఉన్నాయి. కొన్ని రోజులుగా పన్ను వర్తించే వార్షికాదాయం రూ. 10 లక్షలు దాటిందని, దీంతో మీరు ఎల్పీజి సబ్సిడీకి అర్హులు కాదంటూ ఇండేన్, హెచ్?పీసీఎల్? వంటి ఆయిల్ కంపెనీల పేరుతో గ్యాస్ వినియోగదారుల ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. ఆయిల్ కంపెనీలు ఫోన్‌లకు పంపిన మెసేజ్‌లపై ఏడు రోజులలోగా వివరణ ఇవ్వకపోతే గ్యాస్ సబ్సిడీని నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నాయి. ఓ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (ఓఎంసీ) నుంచి పలువురు గ్యాస్ వినియోగదారులకు గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలనీ, లేదంటే 1800233555 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించాలని మే 10 నుంచే మెసేజ్‌లు వస్తున్నాయి. కుటుంబంలో ఎవరికైనా పన్నువర్తించేలా వార్షికాదాయం రూ. పది లక్షల దాటితే గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదని అది చెబుతుంది. ఒకవేళ మీ కుటుంబ వార్షికాదాయం రూ.10 లక్షలు లేకపోతే మీరు ఇదే టోల్?ఫ్రీ నంబరును సంప్రదించవచ్చు. మీ సమస్యను చెప్పవచ్చు. అపుడు మీ గ్యాస్ సబ్సిడీకీ అర్హత కోల్పోరు.

**ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీ నిలిపివేత**

పశ్చిమాసియాలోని యుద్ధం వల్ల ఇతర దేశాల నుంచి జరిగే గ్యాస్ సరఫరాపై ప్రభావం పడింది. దీనివల్ల కమర్షియల్ గ్యాస్? ధరను మే 1 నుంచి ఆయిల్? మార్కెటింగ్ కంపెనీలు రూ.993 పెంచాయి. ఇలా 2026లో మొత్తం మూడుసార్లు పెంచాయి. పెరుగుతున్న నష్టాలను తగ్గించడానికి గ్యాస్ గృహ వినియోగదారుల్లో మొదట్లో ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీని నిలిపివేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం వినియోగదారులకు డొమెస్టిక్ గ్యాస్? సిలిండర్లపై రూ. 40 సబ్సిడీ అందిస్తోంది.

**నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు**

సబ్సిడీ నిలిపివేయడానికి ఓఎంసీలు ఐటీ రికార్డులను ఆధారంగా చేసుకుంటున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం "గివ్ ఇట్ అప్" పేరుతో స్వచ్ఛందంగా వారే గ్యాస్ సబ్సిడీని వదులుకోవాలని కోరింది. దీనికి పలువురు సహకరించి సబ్సిడీని వదులుకున్నారు. అయితే ప్రస్తుతం ఆయిల్ కంపెనీలే నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు తీసుకుంటున్నాయి.

**వీరి రేషన్‌కార్డులు తొలగింపు**

కేంద్ర ప్రభుత్వం కొంతకాలం క్రితమే ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్? పొందుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆదాయపు పన్ను చెల్లించే సమాచారాన్ని రేషన్?కార్డుదారుల ఆధార్ సంఖ్య, ఈకేవైసీ వివరాలతో విశ్లేషిస్తోంది. దీనితోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారి రేషన్?కార్డులను తొలగించే ప్రక్రియను మొదలుపెట్టింది. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్?లో సబ్సిడీని తీసే ప్రక్రియను ప్రారంభించింది.

**గ్యాస్ అందుబాటులో లేక ఇబ్బందులు**

కమర్షియల్ గ్యాస్ కొనుగోలు చేసే స్థోమత లేక చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాన్ని మూసివేసుకోవడమే మార్గంగా భావిస్తున్నారు. కొందరు ఇప్పటికే దుకాణాలు మూసేశారు. గ్యాస్?ను అధిక ధరలకు కొనుగోలు చేయలేక ప్రైవేటు హాస్టల్స్ యజమానులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీజీ హాస్టల్స్?లో కట్టెల పొయ్యిపైనే వంటలు చేయాలని యజమానులు భావిస్తున్నారు.

**టిఫిన్‌లపై అధిక వసూలు**

గ్యాస్ కొరత కారణంగా దోశ, ఇడ్లీ, వడలపై అదనంగా రూ. 5 నుంచి రూ.10 వరకు ఎక్కువ నగదును వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితికి ఒక్క టిఫిన్?కే రూ.45 నుంచి 50 ఖర్చు అవుతున్నాయి. టిఫిన్‌ల ధరలకు సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా ఉంది. కొన్ని కాలేజీలు, యూనివర్సిటీల్లో మెస్ ఛార్జీలు పెంచడం వల్ల నగదు ఇబ్బందిగా ఉంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇలాగే కొనసాగితే చదువులు ఇక ముందుకు కొనసాగలేవంటూ వాపోతున్నారు.

# సంపాదకీయం

## దక్షిణాపథంలో బీజేపీ జైత్రయాత్ర ఎప్పుడు?

కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో కొన్ని దశాబ్దాల పాటు ఎర్ర కెరటాలు ప్రతి ఏటా ఉప్పొంగేవి. కానీ ఈ మే 9న కాషాయ అలలు పరవళ్లు తొక్కాయి. ప్రధానమంత్రి మోదీ, వేలాది ప్రజల సమక్షంలో సువేందు అధికారి బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సరిగ్గా ఒక రోజు తర్వాత ఆదివారంనాడు దక్షిణాదిన చెన్నైలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సినీనటుడు చంద్రశేఖరన్ జోసెఫ్ విజయ్ జాతీయ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సమక్షంలో తమిళనాడు 9వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్ పట్టాభిషేకానికీ అంతే భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో బలంగా వేళ్లూనుకుని, పశ్చిమాన గుజరాత్, మహారాష్ట్రల్లో, ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురలో, తూర్పు, కోస్తా ప్రాంతంలో తొలుత ఒడిషా, ఇప్పుడు బెంగాల్‌లో విస్తరించిన భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో అడుగుపెట్టడం అంత సులభం కాదని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. అటు సువేందు అధికారి, ఇటు జోసెఫ్ విజయ్ ఈ పరిణామాలకు ప్రతిఫలనాల్లా కనిపిస్తున్నారు. ఈ రెండు ఘట్టాలు భారత దేశ ప్రజల ఆలోచనా దృక్పథంలో రెండు భిన్న కోణాలను ప్రతిబింబిస్తున్నాయా? బెంగాల్‌లో సువేందు అధికారి పక్కన నిలబడిన నరేంద్రమోదీ ఇప్పుడు దక్షిణాదిలో విస్తరించేందుకు ఉవ్విళ్లూరుతుంటే, కేరళలో విజయం సాధించి, జోసెఫ్ విజయ్ పక్కన నిలబడ్డ రాహుల్‌గాంధీ ఉత్తరాదిలో పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ఎన్ని యత్నాలు చేసినా ఫలితాలు సాధించలేకపోతున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్‌ను ప్రతిఘటించిన దక్షిణాది రాష్ట్రాలు బీజేపీని ఏమంత ఆహ్వానించలేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రవేశించేందుకు చేయని ప్రయత్నం లేదు. అమలు చేయని ప్రయోగం అంటూ లేదు. ఏపీలో తెలుగుదేశం ఆధిపత్యాన్ని అంగీకరించిన బీజేపీ కర్ణాటకలో ఉన్న అధికారాన్ని కోల్పోయి, మళ్లీ పట్టుకోసం నానా యత్నాలు చేస్తోంది. తమిళనాడులో స్వంతంగా బలపడడం కష్టమని గ్రహించిన తర్వాత మళ్లీ అన్నాడీఎంకేతో చేతులు కలపక తప్పలేదు. కేరళలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి 3 సీట్లు సాధించిన బీజేపీ ఓట్ల శాతం మాత్రం గతంతో పోలిస్తే ఏమంత పెరగలేదు. కేరళ, తమిళనాడులో బీజేపీ ప్రవేశించడం సుదూర స్వప్నమైతే అవకాశం ఉన్న రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణ మాత్రమే. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఈ రెండు రాష్ట్రాల్లో పర్యటించారు. అయితే కర్ణాటక, తెలంగాణల్లో మోదీ పర్యటన భిన్న రీతుల్లో సాగింది. కర్ణాటకలో జాతీయవాద రాజకీయాలవైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారని, త్వరలో కాషాయ ప్రభంజనం ఆ రాష్ట్రంలో వీస్తుందని చెప్పిన మోదీ తెలంగాణలో మాత్రం ఆ విశ్వాసాన్ని ప్రకటించలేదు. 1984లో దేశ వ్యాప్తంగా కేవలం బీజేపీ గెలుచుకున్న రెండు స్థానాల్లో ఒకటి గుజరాత్‌లోని మెహసానా కాగా, రెండవది తెలంగాణలో హన్మకొండ. ఇప్పుడు గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రాగా, తెలంగాణలో మాత్రం అనుకున్నంతమేరకు విస్తరించలేకపోతోంది. ఈ విషయాన్ని స్వయంగా మోదీయే రాష్ట్ర నేతల దగ్గర ప్రస్తావించి వారిని విమర్శించారు. బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు బీజేపీ కేడర్‌లో కొంత ఊపు వచ్చింది కాని ఆ తర్వాత ఆ ఉత్సాహం క్రమంగా నీరుకారిపోయింది. సంఘ్ పరివార్ సంస్థలైతే హిందూత్వ దిశగా ప్రజల్ని మళ్లించగలవు కాని రాజకీయంగా ప్రజల్లో కదలిక తేవాల్సింది బీజేపీ నేతలే. మోదీ తాజా పర్యటనలో బీజేపీ నేతలకు బహిరంగంగా ఎలాంటి దిశానిర్దేశం చేయలేదు. ఉత్తరాది, బెంగాల్‌లో అవలంబించిన పద్ధతులు దక్షిణాదిన పనిచేయవని ఆయనకు తెలుసు. అయితే తెలంగాణకు సంబంధించి మోదీ వద్ద ఏదో వ్యూహమే ఉన్నట్లు ఆయన మాటలు, సమావేశాలు అనుమానాలు కలిగిస్తున్నాయి. అదేమిటో కాలమే చెబుతుంది. బెంగాల్‌లో బీజేపీ విజయంతో మమతా బెనర్జీ తర్వాత కమలనాథులను ఢీకొనగల శక్తులంతా ఒక్కొక్కరూ మాయవుతున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో జాతీయ పార్టీ కాంగ్రెస్ అయినా కనీసం బీజేపీని ఢీకొనగలదా అన్న ప్రశ్న తలెత్తుతోంది. బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను ఐక్యం చేసేందుకు ప్రయత్నించిన నాయకులు అందరూ ఒక్కొక్కరూ కుప్పకూలిపోయారు. నితీశ్‌కుమార్, మమతా బెనర్జీ, ఎంకే స్టాలిన్, కేసీఆర్, శరద్‌పవార్, కేజ్రీవాల్, ఉద్ధవ్ ఠాక్రే అందరూ మోదీని వ్యతిరేకించి ప్రతిపక్షాలను ఏకం చేయాలనుకున్నవారే. 2023లో ప్రతిపక్షాలను ఏకం చేసేందుకు తీవ్ర యత్నాలు చేసిన నితీశ్ తర్వాత అధికారం కోసం బీజేపీ వైపు మళ్లి, ఇప్పుడు బీజేపీకే అధికారాన్ని వదులుకున్నారు. దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు చేయగలిగిన నేతలనందరినీ మోదీ చతుర్విధోపాయాలు ఉపయోగించి పక్కకు తప్పించారు. వీరెవరూ జాతీయ స్థాయిలో ఇప్పుడు మోదీని ఎదుర్కోగలిగేందుకు చేయగలిగింది ఏమీ లేకపోగా, రాష్ట్ర స్థాయిలో మనుగడకు పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సీపీని చీల్చి ప్రాబల్యం సంపాదించిన బీజేపీ ఆమ్ ఆద్మీ పార్టీలో కూడా తిరుగుబాటును ప్రేరేపించింది. తమిళనాడులో కొత్త శక్తి ఆవిర్భవించినప్పటికీ లోక్‌సభ ఎన్నికలు జరిగే వరకు ఈ శక్తి తన బలం ఎంతమేరకు పుంజుకుంటుందో ఇప్పుడే చెప్పలేం. వామపక్షాలకు ఉన్న ఏకైక ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ వశమైంది. పార్లమెంటులో వామపక్షాల ఉనికి క్రమంగా క్షీణించిపోతోంది. ప్రాంతీయ పార్టీలు, వామపక్షాలు బలహీనపడంతో బీజేపీని కాంగ్రెస్ మాత్రమే ఒంటరిగా ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బహుశా బీజేపీ కూడా అదే కోరుకుంటుందేమో. బీజేపీ వ్యతిరేక రాజకీయాలు బలహీనపడడమో, ఆవశ్యకత కోల్పోవడమో స్పష్టంగా కనపడుతోంది. అది నాయకత్వస్థాయిలోనూ, సైద్ధాంతిక స్థాయిలోనూ ప్రస్ఫుటిస్తోంది. దానివల్ల దక్షిణాదిలో కూడా బీజేపీతో చేతులు కలిపేందుకు, దాని రాజకీయ సిద్ధాంతాన్ని ఆమోదించేందుకు పార్టీలు ఏ మాత్రం వెనుకాడడం లేదు. బీజేపీ వ్యతిరేకత సోషల్ మీడియా కాగితపు పులులకు మించి జనంలోకి వ్యాపించేందుకు ఎంత సమయం పడుతుందో చెప్పలేము. స్వాతంత్ర్యం తర్వాత దశాబ్దాలపాటు రాజ్యమేలిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీనపడింది. అప్పుడు జనసంఘ్, బీజేపీ పరిస్థితి ఏ విధంగా ఉన్నదో ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే విధంగా మారింది. కేవలం రెండేళ్లలో బీజేపీ తూర్పున ఒడిషా, బిహార్, పశ్చిమబెంగాల్‌లో అధికారంలోకి రాగలిగింది. అసోంలో మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకుంది. పశ్చిమాన రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రలో బీజేపీకి స్వంత ముఖ్యమంత్రులున్నారు. గుజరాత్‌లో 30 ఏళ్లుగా బీజేపీ అధికారంలో ఉన్నది. ఒక్క జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ తప్ప హిందీ బెల్ట్ అంతటా బీజేపీ ముఖ్యమంత్రులున్నారు. పంజాబ్‌లో కూడా ఇప్పటికే బీజేపీ చాపక్రింద నీరులాగా ప్రవేశించేందుకు పథకాలు మొదలుపెట్టింది. ఉత్తర, తూర్పు, పశ్చిమాన ఆధిపత్యం నిరూపించుకోగలిగిన బీజేపీకి దక్షిణాదిలో ప్రవేశించడం అసాధ్యమా? అయితే ఎన్నికల రాజకీయాల్లో బీజేపీ ఎంత తలపండిపోయిందంటే ఆ పార్టీని ఓడించడం అసాధ్యమనే స్థితి ఏర్పడింది. ఎన్నికల్లో బీజేపీ విజయ సూత్రాన్ని ఎవరూ ఛేదించలేకపోతున్నారు. గెలిచేందుకు ఏ సాధనాన్ని బీజేపీ వదిలిపెట్టదు, అది నైతికమా, అనైతికమా అన్న చర్చతో ఆ పార్టీకి నిమిత్తం లేదు. 'సర్' వల్ల 31 స్థానాల్లో బీజేపీ తమపై గెలిచిందని తృణమూల్ కాంగ్రెస్ నేతలే అంగీకరించినందువల్ల మిగతా స్థానాల్లో గెలిచేందుకు బీజేపీ ఇతర వ్యూహాలు ప్రయోగించి ఉండాలి. ఏ పార్టీకైనా ఎల్లకాలమూ శిఖర స్థాయిలో ఉండడం సాధ్యం కాదు. బీజేపీ ఆ స్థాయి కోల్పోవాలంటే తన పతనానికి తానే కారణం కావాలి. ఆ పార్టీని గద్దెదించగల ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి ఆవిర్భవించాలి. ప్రజలు అడుగడుగునా వ్యతిరేకించగల పరిస్థితులు రావాలి. ఈ మూడూ సమీప భవిష్యత్తులో జరిగే అవకాశాలు కనపడడం లేదు. సాధారణంగా ప్రభుత్వ పాలన పట్ల కనపడే వ్యతిరేకతను కూడా బీజేపీ అధిగమించింది. ప్రభుత్వ వ్యతిరేకతను తటస్థం చేయడంలో బీజేపీ నేతలు దిట్టలు. అసోంలో రెండుసార్లు అధికారంలో ఉన్న తర్వాత కూడా కాంగ్రెస్ బీజేపీని ఓడించకపోగా ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థి, మూడుసార్లు ఎంపీ అయిన గౌరవ్ గొగోయ్ కూడా 23వేల ఓట్ల తేడాతో ఓడిపోయారంటే ఏమనాలి? 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగే లోపు బీజేపీని ఓడించగల సత్తాను ప్రతిపక్షాలు ఎంత మేరకు సాధించగలుగుతాయో చెప్పలేం. కేరళలో వామపక్షాలను ఓడించి, బెంగాల్‌లో వామపక్షాలతో తృణమూల్‌ను దెబ్బతీసేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్‌తో జాతీయ స్థాయిలో ఎన్ని పార్టీలు కలిసి వస్తాయో చెప్పలేం.

# దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు పెరిగే అవకాశం



పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థను ఊపిరి ఆడనివ్వకుండా చేస్తోంది. పెరుగుతున్న నిర్మాణ వ్యయం, ముడిసరుకు కొరత, విదేశీ మారక నిల్వలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అత్యంత కఠినమైన నిర్ణయాల వైపు అడుగులు వేస్తోంది. మరో వైపు కేంద్రం బంగారం విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం, వెండి, ప్లాటినం దిగుమతుల మీద సుంకం రెట్టింపు చేసింది. ఇప్పటిదాకా అది ఐదు శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు ఏకంగా 10 శాతానికి పెరిగిపోయింది. ఇది మంగళవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చింది. ఆభరణాల తయారీకి వాడే వస్తువులు.. ఇతర లోహాలు.. పారిశ్రామిక దిగుమతులకు కూడా ఇది వర్తిస్తుంది. దీంతో దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.. ఇప్పటికే బంగారం ధర (24 క్యారెట్లు) 1,40,000 మించి ట్రేడ్ అవుతోంది. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఆ ధర మరింత పెరిగే అవకాశం ఉంది. బంగారం దిగుమతులు పెరుగుతుండడం కేంద్ర ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ధరలు పెరుగుతున్నప్పటికీ చాలామంది బంగారం మీద ఇన్వెస్ట్ చేస్తున్నారు. మార్కెట్ నిపుణులు కూడా బంగారం మీద ఇన్వెస్ట్ చేయాలని సూచనల మీద సూచనలు చేస్తున్న నేపథ్యంలో.. చాలామంది ఇతర రంగాలను పక్కనపెట్టి.. కేవలం బంగారం మీద మాత్రమే ఇన్వెస్ట్ చేస్తున్న నేపథ్యంలో.. ఇతర రంగాలలో కొనుగోళ్లు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో ఆయా రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి అంతగా సాగడం లేదు. అందువల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకొని ఉంటుందని తెలుస్తోంది. బంగారం కొనుగోళ్లు ఏడాదిపాటు తగ్గిపోతే మన దేశానికి సంబంధించిన విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరుగుతాయని కేంద్రం అంచనా వేస్తోంది.కేవలం బంగారం, ఇతర ఖరీదైన లోహాలు మాత్రమే కాదు.. ఆహార పదార్థాల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. దేశంలో ఏప్రిల్ నెలకు సంబంధించి రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా నాలుగు నెలల గరిష్టానికి చేరుకుంది. నాలుగు నెలల క్రితం ఇది 3.48 శాతంగా ఉండేది. జనవరిలో 2.74 శాతంగా ఉండేది. దీనికి ప్రధాన కారణం ఆహార ధరల పెరుగుదలే. వరుసగా ఆలు.. ఉల్లి.. టమాటా ధరలు క్రాష్ అయ్యాయి. మిగతా ఉత్పత్తుల ధరలు పెరిగాయి. దీంతో నాలుగు నెలల్లో ఆహార ద్రవ్యోల్బణం గడిచిన నాలుగు నెలల్లో 2.13 శాతం నుంచి 4.2 శాతం వరకు పెరిగింది. జ్యువెలరీ, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్స్ వంటి వాటిపై ఏప్రిల్ లో ద్రవ్యోల్బణం 53.61 శాతానికి చేరుకుంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నిర్మాణ పనులను రెండేళ్ల పాటు నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ సిఫార్సు చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది.నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రల్ సెక్రటేరియట్ పునర్నిర్మాణ పనులను కూడా ప్రస్తుతానికి వాయిదా వేయనున్నారు. నిర్మల్ భవన్, ఉద్యోగ్ భవన్ వంటి భవనాల కూల్చివేత, కొత్త నిర్మాణాలను వాయిదా జాబితాలో చేర్చారు. యుద్ధం కారణంగా స్టీల్, సిమెంట్ వంటి ముడిసరుకుల సరఫరాలో అంతరాయం కలగడం, దిగుమతి ఖర్చులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.ప్రస్తుత ఆర్థిక అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు కీలక విన్నపం చేశారు. విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి, స్వదేశీ వనరులపై ఆధారపడాలని కోరారు. ముఖ్యంగా ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు పాఠశాలలకు ఆన్‌లైన్ తరగతులను నిర్వహించాలని సూచించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కోవిడ్ కంటే భయంకరమైన సంక్షోభం ఇదని ప్రధాని వ్యాఖ్యానించడం తీవ్రతకు అద్దం పడుతోంది. నీతి ఆయోగ్ ప్రతిపాదనలు, యుద్ధ ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. సెన్సెక్స్ ఏకంగా ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు మండుతుండటంతో భారత రూపాయి విలువ ఆల్ టైమ్ లో 95.28 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది సామాన్యులపై నిత్యావసర వస్తువుల ధరల భారం పెంచే ప్రమాదం ఉంది.మరోవైపు, ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపిస్తున్నాయి. నిర్మాణ రంగం ఆగిపోతే లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతారని, ఆన్‌లైన్ క్లాసుల వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నాయి. ఒక దేశం వద్ద ఉన్న విదేశీ మారకద్రవ్యం, బంగారం, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ వద్ద ఆదేశానికి సంబంధించిన కరెన్సీ హక్కులు, ఐఎంఎఫ్ లో సభ్యత్వం తీసుకున్నప్పుడు.. ఆ దేశం రిజర్వ్ చేసిన సొమ్ములో 25 శాతం. ఇలా ఈ నాలుగింటిని కలిపి విదేశీ మారక ద్రవ్య నిల్వలు అని పిలుస్తుంటారు.. ఇవి ఒక దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంటాయి. వీటిని అంచనా వేసి ఆ దేశం ఆర్థికంగా ఏ స్థాయిలో ఉందో అన్ని పనులు అంచనా వేస్తారు..మూడీస్, ఎస్ అండ్ పీ, ఫిచ్ వంటి సంస్థలు ఫారెక్స్ రిజర్వ్ అధికంగా ఉన్న దేశాలకు అద్భుతమైన రేటింగ్ ఇస్తాయి. ఈ రేటింగ్ గనక అధికంగా ఉంటే.. ఆదేశాలకు తక్కువ వడ్డీకి అప్పులు లభిస్తుంటాయి. ఉదాహరణకు మనం లోన్ కోసం బ్యాంకు దగ్గరికి వెళ్తే.. మన సిబిల్ స్కోర్ చూస్తుంటారు. అది బాగుంటే బ్యాంక్ అధికారులు లోన్ వెంటనే మంజూరు చేస్తుంటారు. ఇదే విధానాన్ని దేశాలకు కూడా అప్పులు ఇచ్చే సంస్థ పాటిస్తుంటాయి.ఒక దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోతున్నాయంటే.. విదేశీ పెట్టుబడిదారులు తాము పెట్టిన ఇన్వెస్ట్మెంట్ మొత్తాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు లెక్క. ఒక దేశానికి సంబంధించి ఏడు నుంచి పది నెలల వరకు క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేయడానికి డబ్బులు ఉంటే.. ఆ దేశానికి సంబంధించిన పరపతి బాగున్నట్టు లెక్క. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనదేశ విదేశీ మారకద్ర నిల్వలు బాగానే ఉన్నాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధాలు ముగిసే పరిస్థితి కనిపించకపోవడంతో క్రుడ్ ఆయిల్ ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఎరువుల ధరలు కూడా భారీగా పెరుగుతాయని సమాచారం. దీనివల్ల ఫారెక్స్ నిల్వలు మరింత దారుణంగా కరిగిపోయే ప్రమాదం ఉంది.మన దేశానికి విదేశాల నుంచి వచ్చే డబ్బులో గల్ఫ్ ప్రాంతం నుంచి అధికంగా వస్తుంది. అక్కడ యుద్ధం వల్ల పరిస్థితులు మారిపోయాయి. మనవాళ్లు పంపే డబ్బు పూర్తిగా తగ్గిపోయింది. పైగా మన ఎగుమతుల వల రావాల్సిన డాలర్ల ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుంది. దీనివల్ల మనకు రావలసిన డబ్బు రాకపోగా.. ఉన్న డబ్బు ఖర్చు అవుతుంది. అందువల్లే ప్రధానమంత్రి ఆ స్థాయిలో హెచ్చరికలు చేశారు.అయితే, దేశ ఆర్థిక భద్రత దృష్ట్యా ఈ కఠిన నిర్ణయాలు తప్పవని బీజేపీ వర్గాలు సమర్థించుకుంటున్నాయి.

# పోక్సో చట్టం ఏం చెప్తున్నది?




తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా ఇప్పుడొక కేసు గురించి పెద్దఎత్తున చర్చ జరుగుతున్నది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు, నిందితుడి పరారీ, కేసు పూర్వాపరాలపై విస్తృతమైన చర్చ నడుస్తున్నది. ఈ చర్చలో కొందరు తమకు తోచిన విధంగా చట్టానికి భాష్యాలు చెప్తున్నారు. మరికొందరు అసత్యాలు, అర్ధసత్యాలను ప్రచారం చేస్తున్నారు. పోక్సో చట్టంపై అవగాహన లేకనో, ఉద్దేశపూర్వకంగానో చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. ఇవి కూడా నేరాలే. ఈ నేపథ్యంలో అసలు బాలల పరిరక్షణలో పోక్సో చట్టం ప్రాధాన్యత ఏంటి, చట్టం ఏం చెప్తున్నది? తెలుసుకుందాం. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోక్సో) చట్టం ఉద్దేశం లైంగిక దాడుల నుంచి బాలబాలికలకు రక్షణ కల్పించడం. దేశంలో మహిళలపై, ముఖ్యంగా చిన్నారులపై జరుగుతున్న లైంగిక నేరాలు సమాజాన్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. మరికొందరు మైనర్‌లను మోసం చేయడం, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి శారీరక సంబంధాలు పెట్టుకోవడం, తర్వాత బెదిరింపులకు పాల్పడడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు భారతదేశం అత్యంత కఠినమైన చట్టాలలో ఒకటైన పోక్సోను అమలు చేస్తున్నది.

ఈ చట్టం పిల్లలపై జరిగే లైంగిక నేరాలను, ప్రత్యేకంగా నిర్వచించి, బాధితులకు రక్షణ కల్పించడమే కాకుండా, నిందితులకు కఠిన శిక్షలు విధించే విధంగా ఉంటుంది. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) అమల్లోకి వచ్చిన తర్వాత కూడా నిబంధనలు స్పష్టతతో కొనసాగుతున్నాయి. భారత చట్టాల ప్రకారం 18 ఏండ్ల వయస్సు నిండని బాలబాలికలను మైనర్‌గా పరిగణిస్తారు. మైనర్‌లపై జరిగే లైంగిక దాడుల కేసులను పోలీసులు ఈ చట్టం ప్రకారం నమోదు చేస్తారు. పోక్సో చట్టం ప్రకారం మైనర్ సమ్మతితో లైంగిక సంబంధం కలిగి ఉన్నప్పటికీ అత్యాచారం కిందనే పరిగణిస్తారు. ఎందుకంటే శారీరక, మానసిక, సామాజిక భద్రతను అర్థం చేసుకునే స్థితిలో మైనర్‌లు ఉండరని చట్టం భావన. 2012లో భారత ప్రభుత్వం పోక్సో చట్టం తీసుకొచ్చింది. పిల్లల రక్షణ, వేగవంతమైన విచారణ, బాధితులకు మానసిక భరోసా, గోప్యత పరిరక్షణ, నిందితులకు కఠిన శిక్షలు ఈ చట్టం ప్రధాన లక్ష్యాలు. ఇది సాధారణ క్రిమినల్ చట్టాలకు భిన్నంగా, ప్రత్యేకంగా చిన్నారుల భద్రత కోసం రూపొందించిన చట్టం. పోక్సో చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం మైనర్‌తో శారీరక సంబంధం పెట్టుకోవడం నేరం. ఈ నేరానికి కనీసం పదేండ్లపాటు జైలు శిక్ష లేదా జీవిత ఖైదు, జరిమానా ఉంటాయి. కేసు తీవ్రతను బట్టి కోర్టులు శిక్షను నిర్ణయిస్తాయి. పదేపదే దాడి చేయడం, బెదిరింపులు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేయడం, మైనర్ గర్భం దాల్చడం, నమ్మకాన్ని దుర్వినియోగం చేయడం వంటి సందర్భాల్లో కేసు సెక్షన్ 5 కింద నమోదవుతుంది. ఈ నేరానికి కనీసం 20 ఏండ్లపాటు జైలు, లేదా జీవిత ఖైదు, అత్యంత తీవ్రమైన సందర్భాల్లో మరణదండన వరకు శిక్ష పడుతుంది. పోక్సో చట్టం ప్రకారం అసభ్యకరమైన సందేశాలు పంపడం, న్యూడ్ ఫొటోలు పంపాలని అడగడం, ఫోన్, సోషల్ మీడియాలో వేధించడమూ నేరమే. ఇలాంటి నేరాలకు మూడేండ్ల వరకు జైలు శిక్ష, జరిమానా ఉంటాయి. పెండ్లి చేసుకుంటానని అబద్ధపు హామీ ఇచ్చి శారీరక సంబంధం పెట్టుకోవడాన్ని కూడా చట్టం తీవ్రమైన అంశంగా పరిగణిస్తుంది. చాలా సందర్భాల్లో బాధితులు ఫిర్యాదు చేయకుండా ఉండేందుకు నిందితులు బెదిరింపులకు పాల్పడుతారు. వీటిని కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంటుంది. పోక్సో కేసులు సాధారణంగా నాన్ బెయిలబుల్. పోలీసులు కోర్టు వారంట్ లేకుండానే నిందితుడిని అరెస్ట్ చేయవచ్చు. చట్టపరమైన విచారణలో సాక్షాలు చాలా కీలకం. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ సందేశాలు, కాల్ రికార్డింగ్స్, ఫొటోలు, వీడియోలు, ఒకవేళ బాధితురాలు గర్భం దాల్చితే మెడికల్ రిపోర్ట్స్, సాక్షుల స్టేట్‌మెంట్స్, హోటల్/ట్రావెల్ రికార్డ్స్, సీసీ కెమెరా దృశ్యాలు కేసులో ఆధారాలుగా ఉపయోగపడుతాయి. డిజిటల్ ఆధారాలు ఇప్పుడు కోర్టుల్లో చాలా కీలకంగా మారాయి. బాధితురాలి వాంగ్మూలం మేజిస్ట్రేట్ ముందు నమోదు చేస్తారు. కేసు తీవ్రతను బట్టి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి. పోలీసులు విచారణ పూర్తి చేసి పూర్తి ఆధారాలతో చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పిస్తారు. ప్రత్యేక కోర్టు విచారణ జరుపుతుంది. చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకం. ఎవరి కుటుంబం, రాజకీయ నేపథ్యం, ఆర్థిక స్థితి ఏదైనా సరే చిన్నారులపై నేరాల విషయంలో వేగవంతమైన, నిష్పక్షపాత విచారణ జరగాల్సిందే. అదే సమయంలో, ఆరోపణలు వచ్చిన ప్రతి వ్యక్తి కూడా కోర్టులో తనను తాను రక్షించుకునే హక్కు కలిగి ఉంటారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి, బాధితురాలిని పెండ్లి చేసుకుంటానని చెప్పినా నేర తీవ్రత తగ్గదు. బాధితురాలు, నిందితుడి కులాలు ఒక్కటే కాబట్టి వారికి కులపెద్దలు పెండ్లి చేయాలనే ధోరణిలో ఇటీవల ఓ మంత్రి మాట్లాడటం నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుంది. ఆ తర్వాత తన ఉద్దేశం వివరణ ఇచ్చారు. సోషల్ మీడియా ఒకవైపు బాధితులకు వేదికగా మారుతున్నప్పటికీ, మరోవైపు విచారణపై ప్రభావం చూపే ప్రమాదం కూడా ఉన్నది. తప్పుడు సమాచారం, రాజకీయ ప్రచారం వంటి అంశాలు నిజానిజాలను మసకబార్చవచ్చు. కాబట్టి బాధ్యతాయుత జర్నలిజం, బాధితుల గోప్యత, కోర్టు ప్రక్రియ పట్ల గౌరవం చాలా ముఖ్యం. ప్రేమ అనే భావన పవిత్రమైనది. కానీ అదే పేరుతో మోసం, దోపిడీ, బ్లాక్‌మెయిల్, లైంగిక హింస జరగడం అత్యంత ప్రమాదకరం. ప్రత్యేకంగా మైనర్‌ల విషయంలో మానసిక ఒత్తిడి, సోషల్ మీడియా ప్రభావం, భయం వారి జీవితాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. అందుకే సమాజం మొత్తం కలిసి పిల్లల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి. చిన్నారుల భద్రత కేవలం చట్టాల బాధ్యత మాత్రమే కాదు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, విద్యాసంస్థలు, మీడియా, ప్రభుత్వం, సమాజం అందరి బాధ్యత. అందరూ తమ బాధ్యత సక్రమంగా నిర్వర్తిస్తేనే పిల్లలకు భయంలేని భవిష్యత్తు నిర్మించగలం.

# కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్.. విజేతలకు బహుమతులు ప్రధానం..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన జట్లకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి ల చేతుల మీదుగా నగదు ప్రోత్సాహంతో పాటు షీల్డ్ లు అందజేశారు. ఈ కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలో 8 ఫ్రాంచైజ్ జట్లు పోటీ పడ్డాయి. ఇందులో నాలుగు జట్లు సెమీ ఫైనల్ కు చేరుకోగా ఇందులో ఎం. కే రైడర్స్, జీ. పీ. ఎల్ లెజెండ్స్ జట్లు ఫైనల్ పోరుకు అర్హత సాధించాయి. ఈ రెండు జట్లు బుధవారం తుది పోరులో తలపడ్డాయి. 20 ఓవర్ల ఈ ఫైనల్ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన జీపీఎల్ లెజెండ్స్ జట్టు 69 పరుగులు సాధించగా ఎం. కే రైడర్స్ జట్టు కేవలం 5 ఓవర్లలోనే నిర్దేశిత లక్ష్యాన్ని 9 వికెట్ల తేడాతో చెధించి విజయం సాధించింది. విజేత జట్టు ఎం. కే రైడర్స్ కు రూ, 50 వేల నగదుతో పాటు షీల్డ్, రన్నర్ జట్టు జీ. పీ. ఎల్ లెజెండ్స్ కు రూ, 25 వేల నగదుతో పాటు షీల్డ్ అందజేశారు. దాదాపు నెల రోజుల పాటు కొనసాగిన ఈ కేపీఎల్ శ్రీపాదరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులను ఎంతగానో అల్లరించింది. ఐపీఎల్ తరహాలో ఇక్కడ కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంలో నిర్వాహకులు సఫలీకృతులయ్యారు.




# కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతోంది

**రైతుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తా**
**ఎంపీ వంశీకృష్ణ**

**అగ్ని ధార న్యూస్,(పెద్దపల్లి):**



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతోందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు. పెద్దపల్లి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తూ తెలంగాణకు రావాల్సిన నిధుల్లో కోతలు విధిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం నుంచి అత్యధిక పన్నులు కేంద్రానికి వెళుతున్నప్పటికీ తిరిగి నిధుల కేటాయింపులో అన్యాయం జరుగుతోందన్నారు. డిలిమిటేషన్ అంశంపై తెలంగాణ ప్రజల తరపున తీవ్రంగా వ్యతిరేకించామని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన సెమీ కండక్టర్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌కు తరలించడం అన్యాయమని అన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం వివాదాస్పద నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు.

రామగుండం ఎరువుల కర్మాగారంలో యూరియా ఉత్పత్తిపై నిర్లక్ష్యం కొనసాగుతోందని, కావాలనే కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. మంచిర్యాల జిల్లాకు సంబంధించిన ధాన్యం కొనుగోలు విషయంలో పెద్దపల్లి జిల్లా పరిపాలన వివక్ష చూపుతోందని పేర్కొన్నారు. దళిత రైతులు అధికంగా ఉన్న ప్రాంతాల పట్ల చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. రైతులకు న్యాయం జరగకపోతే తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లాలో ఆరు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలు ఉన్నప్పటికీ కేవలం 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే దింపుకున్నారని తెలిపారు. మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు కేటాయించిన ధాన్యాన్ని తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల గోస పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే అధికారుల ప్రధాన బాధ్యత కావాలని, రాజకీయాలకు అతీతంగా పని చేయాలని సూచించారు. ప్రజల కోసం తాను ఎప్పుడూ ప్రశ్నిస్తానని, అధికారంలో ఉన్నా లేకపోయినా వెనుకడుగు వేయబోనని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయాలి




**క్యాబినెట్ నుండి మంత్రి బండి సంజయ్ ను బర్త్ రఫ్ చేయాలి**
**పట్టణ చౌరస్తాలో ఆందోళన చేపట్టిన గులాబీ నేతలు**
**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్,( రామగుండం) :**

మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఉన్మాది బండి సాయి భగీరథ్ ను వెంటనే పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సాయి భగీరథ్ చిత్ర పటానికి చెప్పుల దండ వేసి చెప్పులతో కొట్టారు. అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటం పై షేమ్ షేమ్ అంటూ గీతలు గీశారు. ఈ సందర్భంగా పోలీసులకు పార్టీ శ్రేణులకు మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి బండి సాయి భగీరథ్ చేస్తున్న అకృత్యాలను బండి సంజయ్ తన పదవిని ఉపయోగించుకొని కాపాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా అదే బాలిక కుటుంబం పై హాని ట్రాప్ ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రధానమంత్రి కి సీఎం రేవంత్ రెడ్డి లొంగిపోయాడని, దీంతో సాయి భగీరథ్ ను సిట్ విచారణ పేరుతో బెయిల్ కు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నారని పేర్కొన్నారు. కేసును తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. భగీరథకు అరెస్టు చేసి రాష్ట్రంలో ఉన్న మహిళలకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పర్స స్వాతి, జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూర్ల వంశీకృష్ణ, బొట్ల పోచం, కృష్ణస్వామి, కొండ సురేష్, పోయిల రవి, ఉదయ్, శైలజ, కుమారి, రజిత, ఇంద్ర, భాగ్యలక్ష్మి సరోజన ధరణి అనసూయ అశ్విని తదితరులు ఉన్నారు

# దేశ ఆర్థిక పరిస్థితులపై పెరుగుతున్న ఆందోళనలు

**రూపాయి బలహీనత.. ఉద్యోగాల కోతలు..**
**సామాన్యుడిపై పెరుగుతున్న భారం**
**కేంద్రం వెంటనే స్పష్టమైన ఆర్థిక కార్యాచరణ ప్రకటించాలి**
**: డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్ని ధార న్యూస్,(హైదరాబాద్):**

దేశ ఆర్థిక పరిస్థితులపై ప్రజల్లో ఆందోళన పెరుగుతోందని సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి, రూపాయి విలువ బలహీనత, ఐటీ రంగంలో ఉద్యోగాల కోతలు, పెరుగుతున్న అప్పులు, నిత్యావసర ధరల భారంతో మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి ప్రభావం భారత్‌పైనా పడుతోందన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, పెరుగుతున్న ఇంధన దిగుమతులు, డాలర్ బలపడటం వంటి కారణాలతో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరిగిందని పేర్కొన్నారు. రూపాయి విలువ తగ్గడం వల్ల పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, దిగుమతి వస్తువుల ధరలు మరింత పెరిగే పరిస్థితి కనిపిస్తోందన్నారు. మధ్యతరగతిపై తీవ్ర ప్రభావం:కరోనా తర్వాత కుటుంబాల ఆర్థిక పరిస్థితులు పూర్తిగా కోలుకోకముందే కొత్త సంక్షోభ సూచనలు కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్లు, ఈఎంఐల భారంతో మధ్యతరగతి కుటుంబాలు ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ భద్రత తగ్గిపోవడంతో భవిష్యత్తుపై అనిశ్చితి పెరిగిందన్నారు. హౌసింగ్ లోన్లు తీసుకున్న అనేక మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోతే రియల్ ఎస్టేట్ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఫ్లాట్లు, ఇండ్ల అమ్మకాలు మందగించాయని, బ్యాంకులు స్వాధీనం చేసుకున్న ఆస్తులకు కొనుగోలుదారులు ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. ఏఐతో ఐటీ రంగంలో మార్పులు:ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం సాఫ్ట్‌వేర్ రంగంపై తీవ్రంగా పడుతోందని డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ప్రపంచంలోని అనేక బహుళజాతి సంస్థలు ఉద్యోగుల కోతలకు దిగుతున్నాయని తెలిపారు. గూగుల్, మెటా, ఒరాకిల్, లింక్డ్ ఇన్ వంటి సంస్థల్లో జరిగిన లేఆఫ్‌లు భారతీయ ఉద్యోగుల్లో ఆందోళన పెంచాయని చెప్పారు. విదేశాల్లో పనిచేస్తున్న భారతీయుల ఉపాధిపై ప్రభావం పడితే దేశానికి వచ్చే విదేశీ మారకద్రవ్యంపైనా ప్రతికూల ప్రభావం ఉంటుందని అభిప్రాయపడ్డారు. దీని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలికంగా ఉండొచ్చని హెచ్చరించారు. చిన్న వ్యాపారాలపై ముప్పు:ఆర్థిక మందగమనం కొనసాగితే చిన్న వ్యాపారాలు, హోటళ్లు, టూరిజం, క్యాటరింగ్, డెకరేషన్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలు తీవ్ర ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఖర్చులు తగ్గిస్తే వినియోగ రంగం బలహీనపడుతుందని పేర్కొన్నారు. వర్క్ ఫ్రం హోం, ఆన్‌లైన్ సేవలు, ఏఐ ఆధారిత వ్యవస్థలు పెరగడం వల్ల భవిష్యత్తులో ఉపాధి స్వరూపమే మారిపోయే అవకాశముందని తెలిపారు. ప్రైవేటు విద్యా రంగం, మీడియా రంగంపైనా ప్రభావం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజలకు భరోసా అవసరం:దేశ ప్రజల్లో భయం, అనిశ్చితి పెరగకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆర్థిక కార్యాచరణ ప్రకటించాలని డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ధరల నియంత్రణ, ఉపాధి భద్రత, చిన్న వ్యాపారులకు ఆర్థిక మద్దతు, రైతులకు రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా అనవసర ఖర్చులు తగ్గించి పొదుపు అలవాటు చేసుకోవాలని, అప్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దేశ ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వం--ప్రజలు కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

## పుట్టు పంచల కార్యక్రమానికి హాజరైన పరిగి మాజీ ఎమ్మెల్యే




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మండలంలోని గాధిరాలగ్రామంలో బుధవారం నాడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సందోల్లా చిన్న హనుమయ్య మనమండ్లు మనుమరాళ్ళ పుట్టు పంచల కార్యక్రమానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని కురువ మల్లయ్య కూతురు మెచ్యూర్ ఫంక్షన్ కు హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ ఉప సర్పంచ్ హనుమంతు గౌడ్, మాజీ సర్పంచ్ పెరికెటి వెంకటరామిరెడ్డి, హస్నాబాద్ వెంకటరమణారెడ్డి, కోట్ల రాములు,హనుమయ్య, సందోల్లా భీములయ్య, బచ్చనోళ్ల కృష్ణయ్య, వార్డు మెంబర్ లక్ష్మణ్, నీరటి లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపల్లిలో ఘనంగా ఆంజనేయస్వామి, శివుడు, పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**



మహమ్మదాబాద్ మండల పరిధిలోని ఎల్కిచెరువు తండా గ్రామ పంచాయితీ ( ఉమ్మడి నంచర్ల (గ్రామపంచాయతీ) పరిధిలోని జగ్గంపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, శివాలయం, పోచమ్మ నూతన ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలు మే 11 నుంచి 13 వరకు మూడు రోజులపాటు వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మహోత్సవాల చివరి రోజు బుధవారం ఉదయం 8.36 గంటలకు యంత్ర ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, మంత్రపుష్పం, బ్రాహ్మణ సన్మానం, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో నంచర్ల గ్రామ సర్పంచ్ ఎస్. గాయత్రీ దేవి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జి. గోపాల్ రెడ్డి, ఎల్కిచెరువు గ్రామ సర్పంచ్ సోమ్లా నాయక్, మాజీ జెడ్పీటీసీ ఎం. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, తిరుమల్ రెడ్డి, బి రాజ, వరుణ్ రెడ్డి, చిన్నారెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఈ. రాజు గౌడ్, ఎండి. ఉషన్ ఆర్టిసి, ఎస్. కేశవులు, వెంకట్ రాములు, మల్లన్న, రాములు, వెంకటయ్య, శీను, జి లక్ష్మణ్, కె ఆంజనేయులు, కే వెంకట్ రాములు, టి కన్న, తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నీట్-2026 పేపర్ లీక్ దేశ విద్యా వ్యవస్థపై మచ్చ

**విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం**
**ఎన్‌టీఏను వెంటనే రద్దు చేసి సీబీఐతో విచారణ జరపాలి**
**సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్శల్ దుర్గం నగేష్ డిమాండ్**

అగ్నిధార న్యూస్,(రామగుండం):

దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్-2026 పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థను కుదిపేసిందని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్శల్ దుర్గం నగేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలోనే 73 వేల మందికి పైగా విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. 'డిజిటల్ ఇండియా', 'పారదర్శక పాలన' అంటూ గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం, జాతీయ స్థాయి కీలక పరీక్షలను సైతం కాపాడలేకపోవడం దారుణమని విమర్శించారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడం కేవలం పరిపాలనా వైఫల్యం కాదని, దేశ పరీక్షా వ్యవస్థ పూర్తిగా మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోయిందనేందుకు ఇది నిదర్శనమని ఆరోపించారు.రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి లీక్ నెట్‌వర్క్ బయటపడిందని, వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా ప్రశ్నాపత్రాలు చక్కర్లు కొట్టాయని, పరీక్షకు ముందే అసలు ప్రశ్నలు బయటకు రావడం దేశ యువత భవిష్యత్తును అమ్ముకునే కుట్రగా ఆయన అభివర్ణించారు. కోట్ల రూపాయల కోచింగ్ మాఫియా, అవినీతి అధికారులు, రాజకీయ ఆశ్రయం కలిసిపోవడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు."పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదువుతుంటే, డబ్బున్నవారికి ముందుగానే




ప్రశ్నాపత్రాలు చేరడం ఎంత దుర్మార్గం? ఇది విద్యార్థులపై జరుగుతున్న మోసం కాదు... వారి జీవితాలపై జరుగుతున్న దాడి" అని డా. నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నీట్-2026 పేపర్ లీకేజీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సీబీఐతో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లీకేజీకి పాల్పడిన మాఫియా, అధికారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని లేదా రద్దు చేయాలని సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాతీయ స్థాయి పరీక్షలకు పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కోచింగ్ కార్పొరేట్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణలు విధించాలని అన్నారు.విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, దేశ యువతకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డా. మార్శల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు.

## అంబలి పంపిణి చేసిన శ్రీను బాబు....



అగ్నిధార న్యూస్ కమన్పూర్

ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి పంపిణి కార్యక్రమంలో,

ముఖ్య అతిథిగా పాల్గొన్న దుద్దిల్లా శ్రీను బాబు (TPCC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) ఈ తీవ్ర ఎండకాలంలో పేదలు,, ప్రయాణికుల దాహార్తిని తీర్చే విధంగా యువత ముందుకు వచ్చి సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. యువత సమాజ సేవలో ఎప్పుడూ ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇనగంటి రామా రావు, కిషన్ రెడ్డి పాల్గొనారు...

## పెద్దపల్లి ఎంపీకి ఎస్ బి ఐ ఉద్యోగుల,వినతి పత్రం

**ఈనెల 25 26 తేదీలలో దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి**
**రీజినల్ సెక్రటరీ ఎం. సదానందం**

అగ్నిధారన్యూస్ గోదావరిఖని13



బుధవారం రోజున ఎస్‌బీఐలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మే 25, 26 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్లు ఫెడరేషన్ రీజినల్ సెక్రటరీ ఎం. సదానందం తెలిపారు. ఈ మేరకు పెద్దపల్లిఎంపీగడ్డం వంశీ కృష్ణకి, ఉద్యోగులందరితో కలిసి వినతిపత్రంసమర్పించారు. ముఖ్య డిమాండ్లు:29 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మెసెంజర్ నియామకాలు చేపట్టాలి, సెక్యూరిటీ కోసం అవుట్‌సోర్సింగ్‌ను ఆపి, మాజీసైనికులనేనియమించాలి. ఎన్ పి ఎస్ఉద్యోగులకు పెన్షన్ ఫండ్ మేనేజర్‌ను ఎంచుకునే హక్కుకల్పించాలి. 2019 తర్వాత చేరిన వారికి అంతర్ సర్కిల్ బదిలీలు (ఐసిటి)పునరుద్ధరించాలి. శాశ్వత పనులను అవుట్‌సోర్సింగ్ చేస్తూ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,ఆదిలక్ష్మి మహేష్ ,శ్రీనివాస్ వేణు,నంద ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## అదనపు కలెక్టర్ నీ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డా. కొప్పు శెట్టి కిరణ్మయి నీ మర్యాద పూర్వకంగా కలిసి బొకేతో సన్మానించిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండాలి



**కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కళ్యాణం అనంతరం స్వామి వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో కీలక మని,గ్రామాల్లో ఐక్యత, శాంతి, భక్తి భావం పెంపొందించడంలో దేవాలయాల పాత్ర ముఖ్యమైనదని,అలాగే ప్రజా సేవతో పాటు సమాజంలో ఆధ్యాత్మిక విలువలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొంటూ,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్,వార్డు సబ్యులు స్థానిక నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, అల్లాణి గౌడ్,కడారి పర్వతాలు యాదవ్,భాషామోని సాయికుమార్,సుధాకర్ యాదవ్,సురేష్ గౌడ్,శేఖర్ గౌడ్,నరసింహ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాసు శ్రీనివాస్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన మట్ట యాదయ్య చంద్రకళ ప్రథమ పుత్రడు మట్ట కృష్ణగౌడ్ అంజలి వివాహాశీ మండల కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిచడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి పలాది అరవింద్ యలమందరెడ్డి మట్ట యాదగిరి గౌడ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి రాజు రబ్బానీ తదితరులు పాల్గొనడం జరిగింది.



## వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి నియోజకవర్గ పర్యటనలో బాగంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడ టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పలు వివాహాది శుభకార్యాలకు హాజరయ్యారు. కల్వకుర్తి పట్టణంలో పోలే వీరేశం కుమారుల నూతన పుట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు, అనంతరంఆమనగల్ మున్సిపాలిటీ, జంగారెడ్డిపల్లి గ్రామం దుద్దు తానయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు ఆశీస్సులు అందజేశారు, అనంతరం మాడుగుల మండలం, దిల్వార్ఖాన్‌పల్లి గ్రామ వార్డు సభ్యులు అరెకంటి కిరణ్ కుమార్ సోదరుడి వివాహా కార్యక్రమానికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం వెల్దండ మండలం, పలుగు తండా రమావత్ పవన్ కుమార్ వివాహా వేడుకకు హాజరై వధూవరులనుఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులతో పాటు

ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజల పై ఉండాలి



**కళ్యాణశీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలుజైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవశీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, అనంతరం స్వామి వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల్లో ఐక్యత, శాంతి, భక్తి భావం స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్,వార్డు సబ్యులు స్థానిక నాయకులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీనీ మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

**కడ్తాలలో ఏసీపీ కార్యాలయంతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విన్నపం**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కడ్తాల్ మండల కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు పెరుగుతున్న వాహనాల రద్దీని నియంత్రించేందుకు ఏసీపీ కార్యాలయం, అలాగే ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి రాష్ట్ర డీజీపీని కోరారు. బుధవారం హైదరాబాద్‌లో డీజీపీని మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన, ముందుగా వారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కడ్తాల్ మండలంలోని తాజా పరిస్థితులు, ప్రజల అవసరాలపై చర్చించి వినతిపత్రం అందించారు. ముఖ్యంగా కడ్తాల్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కడ్తాలలో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు, అదేవిధంగా శ్రీశైలం జాతీయ రహదారిపై ఉన్న కడ్తాల్ ద్వారా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ప్రమాదాల నివారణకు మరియు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విన్నపంపై డీజీపీ సానుకూలంగా స్పందించారని, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"

నారాయణఖేడ్ మండలం హన్మంతురావుపేట్ గ్రామ ఆప్తులు బేగారి రాములు కుమార్తె యొక్క నూతన వస్త్రధారణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించరూ

సంజీవన్ రావుపేట్ గ్రామ ఆప్తులు నరసింహ చారి మాజీ సర్పంచ్ కుమారుని వివాహ వేడుకలు నిజాంపేట్ లోని కన్వెన్షన్ హాల్ వేదికగా పాల్గొని నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామ ఆప్తులు నిమ్మ సంగయ్య కుమారుని వివాహ వేడుకలు మసన్ పల్లి వెంకటాద్రి ఫంక్షన్ హాల్ వేదికగా పాల్గొని శంకరంపేట్ మండలం శంకరంపేట్ మండల కేంద్ర ఆప్తులు మల్లికార్జున్ వివాహ వేడుకల్లో పాల్గొని .వెంకటాపూర్ గ్రామానికి చెందిన మరడే మమత భర్త రాములు ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశా వేడుకల్లో పాల్గొని అలాగే వారి కుమారుల యొక్క నూతన వస్త్రధారణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశరు ఇట్టి శుభకార్యాలలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు తదితర ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అబిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

చారకొండ మండలం గోకారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు దశరథం శివ కుమారుడు మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ . రావు ,చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్, గోకారం సర్పంచ్ పరశురాముడు, చెదురుపల్లి వెంకటయ్య గౌడ్, సాయి, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి గిరిజన తండాలకు తాగునీరు అందించడమే లక్ష్యం..

**స్థానికులతో కలిసి వాటర్ ప్లాంట్ ప్రారంభించిన సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి**
**నియోజకవర్గంలో సుంకిరెడ్డి సేవలు అభినందనీయం దశరథ్ నాయక్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కడ్తల్ మండలం,గానుగుమర్ల తండాలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు తండా ప్రజల తాగునీటి సమస్యను తీరుస్తూ ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజన తండాల్లో అభివృద్ధి ఇంకా పూర్తిస్థాయిలో చేరాల్సిన అవసరం ఉంది,ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరం,కలుషిత నీటి వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అనేక వ్యాధులు వస్తున్నాయి,అలాంటి సమస్యలు తగ్గించాలనే ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా తండాలు, గ్రామాల్లో ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు,ప్రతి గ్రామం,ప్రతి తండాకు మౌలిక వసతులు అందాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, అలాగే గత పర్యటనలో ఇదే గ్రామపంచాయతీ కానుగుబావి తండాలో దేవాలయ అభివృద్ధికి సహకారం అందించామని,ఎప్పుడూ ఎక్కడ అవసరం ఉన్న మా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొంటూ,కడ్తల్ మాజీ జెడ్పీటీసీ,రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ గురించి మాట్లాడుతూ, ప్రతినిత్యం ప్రజలకు





అందుబాటులో ఉంటూ ఎక్కడ అపద ఉన్న తన కుమారుడి జ్ఞాపకంగా ఏర్పాటు చేసిన రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా ఎంతో మంది నిరుపేదలు సేవలు అందిస్తున్న ముందుకు సాగుతున్న దశరథ్ నాయక్ తన ప్రయాణంలో మరిన్ని గొప్ప స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారుఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్,సర్పంచ్ సేవ్యా నాయక్,ఉప సర్పంచ్ లక్పతి నాయక్ తదితరులు మాట్లాడుతూ, గిరిజన తండాల్లో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని స్పందిస్తున్న నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రతి మారుమూల తండాలో కూడా వారి అవసరాలకు గుర్తించి,వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ,మా గిరిజనుల అభివృద్ధికి నిరంతరం తోడ్పాటును అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,తండాలో తాగునీటి సమస్య తెలుసుకొని ఇచ్చిన హామీ మేరకు వెంటనే మా తండాకు నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు, ప్రజల ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన తాగునీరు అవసరమని గుర్తించి లక్షల రూపాయలతో శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం సాధారణ విషయం కాదు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా సేవాభావంతో ముందుకు సాగుతున్నారని,విద్య, వైద్యం, ఉపాధి, గ్రామాభివృద్ధి వంటి అంశాల్లో ప్రజలకు అండగా నిలుస్తున్నారని,గిరిజనుల పట్ల ప్రత్యేకమైన అభిమానంతో సేవలు అందిస్తున్నారని,వారికి మా పట్ల ఉన్న ప్రేమకు ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు,

ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్,సర్పంచ్ బాణావత్ సేవ్యా,ఉప సర్పంచ్ జర్పుల లక్పతి నాయక్,వార్డు సభ్యులుశ్రీను,రాజు,గోపి,రాజు,నాగార్జున, లక్ష్మణ్,మాజీ ఉప సర్పంచ్ లు గోప్య నాయక్,, పాండు నాయక్,సీనియర్ నాయకులు చంద్రు,బధ్య, హిమ్లా,హర్య, పంతు, రూప్సింగ్, హరిలాల్, గణేష్, బాను,జయేంద్ర, వినోద్,మహేష్, జగన్,రాహుల్ తో పాటు తండా వాసు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ ఆడ బిడ్డ వివాహానికి కానుక..



**సహాయం అందజేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగుల్ నాయక్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల పరిధిలోని దచౌదర్పల్లి గ్రామానికి చెందిన దొబ్బల బాలయ్య కూతురు వివాహానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి మరియు సింగిల్ విండో డైరెక్టర్ నాగుల నాయక్ తన వంతు సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిరుపేద కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికీ తన సహాయం అందస్తానని నాగుల్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ బాల లక్ష్మయ్య, రాఘయ పల్లి ఉప సర్పంచ్ కొండల్ యాదవ్ గ్రామ పెద్దలు మాధవ రెడ్డి రామదాసు మరియు దొబ్బల బాబురావు దొబ్బల యాదగిరి దువాసి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కు సన్మానం



అగ్నిధారన్యూస్ హైదరాబాద్.

తెలంగాణ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్‌గా చరణ్ కౌశిక్ యాదవ్ నుఘనంగా సన్మానించిన జననేత , టీపీసీసీ నాయకులు పెర్క శ్యామ్ తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన చరణ్ కౌశిక్ యాదవ్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చరణ్ కౌశిక్ యాదవ్ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసం, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న చరణ్ కౌశిక్ యాదవ్ కి ఈ పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పశు సంపద అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి ఆయన నేతృత్వంలో లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరిన్ని మెరుగైన సేవలు అందిస్తుందని ఆకాంక్షించారు. యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తూ, సమర్థులైన వారికి పదవులు కట్టబెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చరణ్ కౌశిక్ యాదవ్ తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## పేదల ప్రజలకు వరం ముఖ్య మంత్రి సహాయనిధి



**బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలం రాఘయిపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదారాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది.ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోవడం జరిగింది ముఖ్యమంత్రి ఫండ్ ద్వారా మంజూరైన 14,000 రూపాయల సహాయనిది చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ జడ్పీటీసీ ద్యాప విజిత రెడ్డి, బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి,జిల్లా నాయకులు నాగులు నాయక్,వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, బీ ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జోగాయ్య, రాఘయిపల్లి ఉప సర్పంచ్ కొండల్,వార్డు సభ్యులు ఆనంద్, నరేష్,సీనియర్ నాయకులు నగేష్, రాజు, ప్రవీణ్,సుమన్ నాయక్, శ్రీను,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ ఆడ బిడ్డ వివాహానికి కానుక..



**సహాయం అందజేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగుల్ నాయక్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన దొబ్బల బాలయ్య కూతురు వివాహానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి మరియు సింగిల్ విండో డైరెక్టర్ నాగుల నాయక్ తన వంతు సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిరుపేద కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికీ తన సహాయం అందస్తానని నాగుల్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ బాల లక్ష్మయ్య, రాఘయ పల్లి ఉప సర్పంచ్ కొండల్ యాదవ్ గ్రామ పెద్దలు మాధవ రెడ్డి రామదాసు మరియు దొబ్బల బాబురావు దొబ్బల యాదగిరి దువాసి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు ప్రత్యేక సమావేశం

### ఎక్స్ అఫిషియో సభ్యుడిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు జరిగిన ప్రత్యేక సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్ ఆఫిషియో సభ్యుడిగా హాజరైయారు. ఈ సమావేశంలో చైర్మన్ దండి లక్ష్మీ,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు పాల్గోన్నారు. కమిషనర్ మల్లికార్జున్ ము న్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు ఓటింగ్ నిర్వహించారు. జనరల్ కేటగిరీ లో కో ఆప్షన్ సభ్యులుగా పున్న లావణ్య, భూక్యా సరోజన, మైనార్టీ విభాగంలో కో ఆప్షన్ సభ్యుడిగా మహమ్మద్ హసన్ లాల్ ఎన్నిక అయ్యారు. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజన,మహమ్మద్ హసన్ లు ప్రమాణ స్వీకారం చేయించారు మున్సిపల్ కమిషన్ మల్లికార్జున్. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజ,మహమ్మద్ హసన్ లను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి సత్కరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మమాట్లాడుతూ నూతనంగా కొ ఆప్షన్ ఎన్నిక చేసుకోవడం జరిగింది. ఒకటి ఖాళీగా ఉంది భిన్నాభిప్రాయాలు ఉన్నాయి

## మొక్కలు కొనుగోలు కేంద్రాలలో వేగవంతం చేయాలి



**సిపిఎం జిల్లా నాయకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలో మొక్కల కొనుగోలు కేంద్రాలలో బస్తాల కొరత చూయించి రైతుల వద్ద మొక్కలు కొనుగోలు చేయడంలో చాలా జాప్యం చేస్తున్నారని అదేవిధంగా కొనుగోలు కేంద్రం వద్ద టెంటు వాటర్ ఎలాంటి వసతులు రైతులకు కల్పించడం లేదని, మొక్కలు ప్రభుత్వానికి అమ్మిన వారికి డబ్బులు సకాలశీలో చెల్లించటం లేదు. రైతులు చాలా ఇబ్బందికి గురై ప్రైవేట్ వ్యాపారంలో ఆశ్రయించాల్సి వస్తుందని ప్రైవేటు వ్యాపారులు ప్రభుత్వం కంటే క్వింటాల్కుఆరు ఏడు వందలు తక్కువ కొనడం వల్ల ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మొక్కల కొనుగోలు వేగవంతం చేయాల అదేవిధంగా రైతుల ఖాతాలో డబ్బులు వెంటనే జమ చేయాలి

**మరియు కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు కల్పించాలి**

ఎకరాకు 25 క్వింటాళ్లు మాత్రమే కొనాలని నిబంధనలు ఉత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి అకౌంటెంట్ నాగమణి కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య పులిజాల పరుశురాములు, మరియు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక బాల్రెడ్డి, సిపిఎం నాయకులు బక్కయ్య, అర్జున్, సాయిలు, ప్రభాకర్ మరియు రైతులు బంగారయ్య,టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్ద పీఠ..



**పాఠశాల భవనని కి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో ని ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణానికి కల్వకుర్తి శాసనసభ సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తుందని ఆయన అన్నారు.తల కొండపల్లి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్. మరియు మోడల్ స్కూల్ మంజూరయ్యాయని తెలిపారు. మెదక్ పల్లి పాఠశాలకు 9 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు మిగతా నిధులను కూడా పనులైన వెంటనే మంజూరు చేశానని తెలిపారు. పాఠశాల భవన నిర్మాణాన్ని నాణ్యతగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ. వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి గ్రామ సర్పంచ్ రమేష్. ఉప సర్పంచ్ కసిరెడ్డి సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ అల్వాల్ రెడ్డి జగన్నాథం గౌడ్..మండల ముఖ్య నాయకులు. కసిరెడ్డి విజయేందర్ రెడ్డి. రఘు రాములు. డేవిడ్, అజీజ్ ,చెన్నకేశవులు.. విష్ణు గౌడ్, జనార్దన్. నరేందర్ గౌడ్ ఈశ్వర్ గౌడ్ అశోక్ నరేష్ గౌడ్. మల్లేష్ చెన్నకేశవులు. ఎంపీడీవో శ్రీకాంత్ ఎంఈఓ చాంప్లానాయక్. వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు.. చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



**వరి ధాన్యం పరిశీలించిన పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, ఆంజనేయులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

రైతులు ఎవరు అధైర్య పడొద్దు అని చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం ఆమనగల్ మార్కెట్ యార్డు ఆవరణలో సింగల్ విండో పాలకవర్గం తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల యజమానులు రైతులు ట్రాన్స్ పోర్ట్ వారితో కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దని ఆయన కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తేమశాతంతో కూడిన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి క్వింటాలు కు సన్న రకం మద్దతు ధర రూ, 2389, దొడ్డు రకం రూ. 2369 మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం రూపాయల 500 బోనస్ అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ప్రాథమిక సహకార సంఘం అధికారులను ఆయన ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉన్న తన దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆమనగల్ సింగల్ విండో వైస్ చైర్మన్ డోనాదుల సత్యం, ప్రాథమిక సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్ బి ఆంజనేయులు, సీనియర్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, సీఈవో పద్మాకర్ రెడ్డి, సిబ్బంది దేవేందర్, ఏ ఈ ఓ బాలకృష్ణ, మీనాక్షి, రైతులు లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, గాజుల మల్లయ్య, నాయకులు సతీష్, జంతుక కిరణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమపేరుతో మోసం చేసిన ఎస్సై

**హైదరాబాద్ :** ప్రేమ పేరుతో మహిళా కానిస్టుబుల్ ను వంచించిన ఎస్సైని అధికారులు సస్పెండ్ చేసారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న 2018 బ్యాచ్ కి చెందిన ఎస్సీ సురేష్ కుమార్ కు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పని చేస్తున్న లేడీ కానిస్టేబుల్ తో పరిచయం ఏర్పడింది.



## శర్వానంద్--శ్రీను వైట్ల క్రేజీ కాంబో.. హీరోయిన్‌గా మానస!

శర్వానంద్ వరుస విజయాలతో దూసుకుపోతూ ఇప్పుడు కామెడీ కింగ్ శ్రీను వైట్లతో కొత్త ప్రాజెక్ట్‌ను ఖరారు చేశారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ సినిమా వినోదానికి సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ జోడించబోతున్నట్లు సమాచారం. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత అనిల్ సుంకర నిర్మాణంలో జులై 2026 నుంచి షూటింగ్ ప్రారంభమై వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన నటించబోయే హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డే, మమితా బైజు వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు ప్రచారంలోకి వచ్చినా తాజా సమాచారం ప్రకారం 'మిస్ ఇండియా' రన్నరప్ మానస వారణాసి ఎంపికైనట్లు టాలీవుడ్ టాక్. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాలో తన నటనతో మానస మంచి గుర్తింపు తెచ్చుకుంది. దాంతో మానస, శర్వాతో జోడీ కట్టడం ఫ్రెష్ ఫీల్‌ను తెస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశలో ఉంది. త్వరలోనే హీరోయిన్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 1960ల నాటి పీరియడ్ డ్రామా 'భోగి' షూటింగ్‌లో శర్వానంద్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ స్టోరీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో రోహిత్ పాఠక్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. 'భోగి' చిత్రం ఆగష్టు 28, 2026న థియేటర్లలో విడుదల కానుంది.



## వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. ాాా23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట.

పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ాాా23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ ణు41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.



## ఇక 7 రోజులు మాత్రమే'.. బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్

జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్(ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 20న యంగ్ టైగర్ బర్త్ డేకు ఏదైనా సర్‌ప్రైజ్ ఇస్తారా? అని వెయిటింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న జూనియర్ బర్త్ డే సందర్భంగా డ్రాగన్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇంకా కేవలం 7 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చిత్ర బృందం ట్వీట్ చేసింది. దీంతో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నేని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.



## సమంత 'మా ఇంటి బంగారం' కొత్త రిలీజ్ డేట్.. యాంగ్రీ లుక్‌తో అదిరిపోయిన పోస్టర్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫీమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్రబృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది. 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాకు అదనపు బలంగా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక సమంతకు గత కొంతకాలంగా సోలో హిట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



## ఉదయ్ కిరణ్ హీరోయిన్ మూవీ.. రిలీజ్ ఎప్పుడంటే?

నాజర్, అంజలి ప్రధాన పాత్రల్లో వస్తోన్న ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ ముసలోడికి దసరా పండుగ. ఈ సినిమాకు మనోహర్ దర్శకత్వం వహించారు. రమణా ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మాత రమణ వాళ్లె నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా మే 15న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా నిర్మాత రమణ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే రెండు గంటల పాటు కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. సినిమా అవుట్‌పుట్ పట్ల మేము చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాను మా పితృ సమానులు దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు అంకితమిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాలో అనిత (నువ్వు నేను ఫేం), కోవై సరళ, శరణ్య, సత్య కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి డి. ఇమాన్ సంగీతమందించారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com